VISALAANDHRA Phone No. 75301

ఉదయం

★★★ Regd No. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర
ఏజంటుద్వారా/పోస్టుద్వారా
నెలకు రు. 4-75 రు. 5-00
3 నెలలకు 14-00 15-00
6 నెలలకు 28-30 30-00
సంవత్సరమునకు 56-40 60-00
దినపత్రిక 15 పైసలు
ఆదివారంనుంచి 20 "
చందా వివరాలు

సంపుటి 22 సంచిక 154 | విజయవాడ 19-8-72 శనివారం | 6 పేజీలు 15 పైసలు

భారత్‌కు 80 వేల టన్నుల సోవియట్ కిరోసిన్

న్యూఢిల్లీ, ఆగస్టు 18

వార్షికవాణిజ్య ఒప్పందాలను మించి రు. 2.16 కోట్ల విలువ గలిగిన 80 వేలటన్నుల కిరసనాయిలును భారత్‌కు సోవియట్ సరఫరా చేయనున్నదని నేటి లోకసభలో విదేశవాణిజ్యమంత్రి రాతపూర్వక సమాధానంలో తెలిపారు.

గోయంకాల గ్రూప్ కంపెనీల అవినీతి

లోక్‌సభలో ప్రశ్నపై గందరగోళం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

గోయంకా గ్రూప్ కంపెనీలలో అవినీతికి సంబంధించిన ఒక ప్రశ్నపై నేడు లోక్ సభలో 20 నిమిషాల పాటు వాద ప్రతివాదాలు జరిగి గందరగోళం ఏర్పడింది.

సభ్యుడు శ్రీ వీరేంద్రసింగ్ అడిగిన విస్తృతమైన ప్రశ్నలో ఒకరి కొకరు సహకరించు ఒక ప్రశ్నపై యీ పరిస్థితి ఏర్పడింది. "గత మూడు సంవత్సరాలుగా గోయంకా గ్రూపు కంపెనీలలో అవినీతి తత్ఫలితం విరాళాలను గురించి విచారణ జరిపేందుకు కమిషన్‌నునియమించే విషయమేదైనా ప్రభుత్వ పరిశీలనలో ఉందా? అని సభ్యుడు ప్రశ్నించారు.

ఈ ప్రశ్నను ఏ గోయంకా గ్రూపును ఉద్దేశించి సభ్యుడు ప్రశ్నించాడు అని అనుమానం వచ్చింది "బహుశా రామనాథ్ గోయంకాను సంబంధించిన గ్రూపు కంపెనీలను దృష్టిలో పెటుకొని సభ్యుడు ప్రశ్నించి ఉండవచ్చునని" కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ రమణారెడ్డి అనడంతో ప్రతిపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం చెప్పారు గుత్తకుటుంబాల వ్యవహారాలపై ఏర్పడిన కమిషన్ కె. పి. గోయంకా గ్రూపు కంపెనీలను గుత్తకుటుంబంగా పేర్కొన్నది తన్న రామనాథ్ గోయంకా కంపెనీలను గురించి కాదని సభ్యులు తెలిపారు. కె. పి. గోయంగా గ్రూపు కంపెనీలను గురించి మంత్రి సమాధానం ఇవ్వాలని సభ్యులు పట్టుబట్టారు.

గోయంకాలు యిద్దరికీ గల గ్రూపుకంపెనీలలో పన్ను దేనికి సంబంధించింది అన్న విషయమై ఈ గందరగోళం ఏర్పడింది.

ఒకానొక దశలో స్పీకర్ శ్రీ ధిల్లాన్ మంత్రి తగు సమాధానాన్ని చేకూరేందుకు వీలుగా ప్రశ్నను వాయిదా వేశారు. అయితే ప్రశ్న వేసిన శ్రీ వీరేంద్రసింగ్ తన ప్రశ్నకు వివరణ ఇవ్వడంవల్ల స్పీకర్ లేచి ఆ ప్రశ్నను తీసుకున్నారు.

ప్రశ్నోత్తరాల కాలం ముగిసిన అనంతరం కూడా తన ప్రశ్నకు సమాధానంలేదని, సమాధానం చెప్పాల్సిందని శ్రీ వీరేంద్ర సింగ్ పట్టుబట్టారు. దానిపై స్పీకర్ తన విచారాన్ని వ్యక్తం చేశారు. ప్రతిపక్ష సభ్యులు అధికార సభ్యులు పరస్పరం కేకలు వేసుకోవడంవల్ల సభ కార్యక్రమాలు కొనసాగించడం సాధ్యం కాదని ఆయన అన్నారు.

"మెజారిటీ, మైనారిటీ అంటూ మాట్లాడడం వల్ల ప్రయోజనం లేదు అంతా సమానమైన దార్శనికతతోనే సభా కార్యక్రమాలు

ఆకలిచావులు సంభవించినట్లు ప్రభుత్వానికి వార్తలు రాలేదని శ్రీ భాట్టం శ్రీరామమూర్తి అన్నారు. —వార్త

పత్రికల యాజమాన్య వికేంద్రీకరణ బిల్లు

ఇంకా పరిశీలనలో వున్నదని ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 18

వార్తాపత్రికల యాజమాన్య వికేంద్రీకరణ ప్రతిపాదనను ప్రభుత్వం ఇంకా పరిశీలిస్తున్నదని, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ తనను కలుసుకున్న వార్తాపత్రిక ఉద్యోగుల, జర్నలిస్టుల ప్రతినిధి వర్గానికి తెలిపారు.

స్వాతంత్ర్యరక్షణార్థం కారణంగానూ కొంతమంది మంత్రులు బిల్లును ఇంకా పరిశీలిస్తున్న కారణంగానూ వార్తాపత్రికల యాజమాన్య వికేంద్రీకరణ బిల్లు ప్రవేశపెట్టడంలో ఆలస్యం జరిగిందని శ్రీమతి గాంధీ అన్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల పెండింగ్ సమస్యల తరపున ఒక మెమోరాండాన్ని, న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ తరపున మరో మెమోరాండాన్ని ఈ ప్రతినిధివర్గం ప్రధానికి అందచేసింది

పై బిలును ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ప్రవేశపెట్టాలని మెమొరాండాలు తీవ్రంగా కోరాయి.

వర్తమాన పరిస్థితుల ఉద్యోగులను వార్తాకారిక భృతి ప్రకటించాలని, మూడవ వేతన బోర్డును ఏర్పాటుచేయాలనికూడా అందులో డిమాండ్ చేశారు.

విజయవాడ నుండి టెలిగ్రాం

విజయవాడ, ఆగస్టు 18

వార్తాపత్రికల యాజమాన్య వికేంద్రీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి విజయవాడ న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె పూర్ణచంద్రరావు ఒక టెలిగ్రామ్ పంపారు

అదేవిధంగా వార్తాపత్రికల ఉద్యోగుల సమస్యలు దాని అనుబంధాలపై యిచ్చిన బిలును మేరకు ఆయన యీ టెలిగ్రామ్ పంపారు. (వి. వి.)

అధికధరలకు నిరసనగా

సచివాలయం వద్ద ధర్నా

సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్వర్యాన

హైదరాబాద్, ఆగస్టు 18

అధికధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సచివాలయం ముందు నేడు సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్వర్యాన ధర్నా జరిగింది.

ధర్నాసందర్భంలో సభ్యులు శ్రీ కె యస్. మహేంద్ర ధర్నాకు ప్రారంభోత్సవం చేశారు గుత్తకుటుంబాలకు వ్యతిరేకంగా ధరలు తగ్గించడానికి శక్తివంతమైన పథకాలను డిమాండ్ చేస్తూ కార్మిక వర్గం శక్తివంతమైన ఉద్యమం నిర్మించాలని అన్నారు. అత్యవసర సరకుల దోపిడీ వ్యాపారాన్ని ప్రభుత్వం నాశనం చేయవలసిన్నదని అన్నారు. నగరాలలో పారిశ్రామిక కేంద్రాల్లో రేషన్ ప్రవేశపెట్టాలనిచెప్పారు

అధిక ధరలకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని కార్మిక వర్గం మహోద్యమం నిర్మించాలని ప్రతిపక్ష నాయకులు శ్రీ శ్రీకృష్ణ ప్రసంగిస్తూ అన్నారు

శ్రామిక ప్రజల ప్రయోజనాలకై కార్మిక వర్గం, రైతులూ కార్మికులూ అధిక ధరలకు వ్యతిరేకంగా సమర్థ ఉద్యమం నిర్మించాలని జనసంఘ్ సభ్యులు శ్రీ ఎ. శ్రీరాములు అన్నారు.

సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ ఏ. నాగేశ్వరరావు. సెంట్రల్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ సి సత్యనారాయణ, సి. యం. యు ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ ఇక్బాల్, రైల్ మెన్ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీమతి ప్రేమలా మహేంద్ర ప్రభృతులు ధర్నాలో పాల్గొంటున్నారు.

ప్రభుత్వోద్యోగుల ధర్నాలు

న్యాయమైన డిమాండ్ల సాధనకై

విజయవాడ, ఆగస్టు 18

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓల సంఘం, సచివాలయ ఉద్యోగులసంఘం, నాల్గవతరగతి ఉద్యోగుల కేంద్ర యూనియన్, రాష్ట్ర టీచర్సు యూనియన్‌ల పిలుపుపై రాష్ట్ర రాజధానిలో సచివాలయంముందు, జిల్లాలో ప్రధాన కార్యాలయాలముందు ధర్నాలు ప్రారంభమైనట్లు వార్త లందుతున్నాయి.

కార్మికుల ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధం చేయాలని, ఇంటిఅద్దె అలవెన్సులు కేంద్రరేటులో ఇవ్వాలని, కేంద్రరేటులో సిటీ కాంపెన్సేటరీ అలవెన్సును ఇవ్వాలని, 50 వేల అంతకన్నా హెచ్చు జనాభా గల పట్టణాలలో ఉద్యోగులందరికీ కేంద్ర రేటులో ఇంటి అద్దె అలవెన్సులు వర్తింపచేయాలని, ఉపాధ్యాయులకు ఒకే విధమైన సర్వీసు పరిస్థితులను అమలు చేయాలని 1224 జి. ఓ. ను రద్దుచేయాలనీ, అధికధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు ప్రారంభించారు.

హైదరాబాద్‌లో 100 మంది ధర్నా

హైదరాబాద్‌లో నేడు రాష్ట్ర ప్రభుత్వ సచివాలయం ఎదుట 100 మంది ఉద్యోగులు ధర్నా జరిపారు.

ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ నాల్గవ తరగతి ఎంప్లాయీస్ యూనియన్‌లకు చెందిన ఉద్యోగులు ధర్నాలో పాల్గొన్నారు

ధర్నా కార్యక్రమాన్ని కొనసాగించారు సభ్యులు శ్రీ ఎ. శ్రీరాములు ప్రారంభించారు.

శ్రీయుతులు వేములపల్లి శ్రీ కృష్ణ, వి. వి రాఘవాచారి, వి. రామచంద్రం, కె యల్. మహేంద్రలు ధర్నా జరుపుతున్న వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

అన్ని జిల్లాల కలెక్టరు కార్యాలయాల ఎదుట ధర్నా జరిపినట్లు తమకు వార్తలు అందాయని ఎన్. జి. ఓ. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బి. వి. రామకృష్ణారావు, సెక్రటేరియట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు, నల్గవ తరగతి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు ఒక ఎలాంటి ప్రకటనలో తెలిపారు.

కడప

కడపజిల్లా ఎన్. జి. ఓ. అసోసియేషన్ శ్రీ కర్రాసుబ్రహ్మణ్యం నాయకత్వాన కడప కలెక్టరు కార్యాలయం ఎదుట ఎన్. జి. ఓలు, టీచర్లు, 4 వ తరగతి ఉద్యోగులు నేడు ధర్నా జరిపారు.

పని పరిస్థితులను పరిష్కృతం చేయాలని, కేంద్ర ఉద్యోగులలో సమానంగా వేతన, సర్వీసులు ఉండాలని వీరు డిమాండ్ చేశారు.

పింగోలు

ఒంగోలు కలెక్టరు కార్యాలయం ఎదుట

(మిగతా 2వ పేజీలో)

మరి కొంతమంది ఆసియన్ల బహిష్కరణ

ఉగాండా నుండి

కంపాలా, ఆగస్టు 18

గతంలోని బహిష్కరణ ఉత్తర్వునుండి మినహాయింపుపొందిన ఆసియన్లు కూడా ఉగాండాను వదిలి వెళ్ళవలసి ఉంటుందని అధ్యక్షుడు ఇదిఅమిన్ నిన్న ప్రకటించారు

వారు ఎంతకాలంలోగా దేశాన్ని వదిలి పెట్టాలో అమిన్ తెలపలేదు అయితే వీరికి కూడా 90 రోజుల కాలవరిమితి ఇవ్వగలరని భావిస్తున్నారు. ఆ నిర్ణయం దాదాపు 5000 మంది ఆసియన్లకు వర్తిస్తుంది

నేపాల్ - భారత్ సంబంధాలలో మార్పులేదు

న్యూఢిల్లీ, ఆగస్టు 18

భారతదేశం వెలువల ఉన్న ఏదేశీ రాయబారులను మూసివేయాలని నేపాల్ నిర్ణయించినందువల్ల రెండు దేశాల సంబంధాలలో మార్పు వచ్చిందన్న విషయాన్ని విదేశీ వ్యవహారాల రాష్ట్ర డిప్యూటీ మంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ నేడు రాజ్యసభలో తిరస్కరించారు.

వియత్నాంలో అమెరికా సర్వ మారణ హోమం

రాజ్యసభ సభ్యుల తీవ్ర ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ఉత్తర వియత్నాంలో అమెరికా బాంబులు, రసాయనాలతో క్రిమియుద్ధం సాగిస్తూ ఆందు, వృక్ష సంపదను సర్వ మారణహోమానికి గురిచేయడంవల్ల అనేక మందిసభ్యులు నేడు రాజ్యసభలో తీవ్ర ఆందోళన ప్రకటించారు.

అమెరికా చేస్తున్న "హీనాతి హీనమైన నేరాలకు" వ్యతిరేకంగా భారత ప్రభుత్వం ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని శ్రీయుతులు కృష్ణకాంత్, కె. పి. సుబ్రహ్మణ్యమీనన్, పి. వి. రాజు, హెచ్. డి. మాలవీయ. తోకిడి అల్వా డిమాండ్ చేశారు

సభ్యుల ఆందోళనలో తాము పాలు పంచుకుంటున్నామని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు. అలాంటి కార్యకలాపాలను తగిన అంతర్జాతీయ సంస్థల్లో భారత్ నిరసించిందన్నారు చివరికి గయానా అపీల దేశాల సభలో కూడా ఈ విషయం చర్చించామన్నారు.

ఈ సమస్యను ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టే విషయం ఉత్తర వియత్నాం వైఖరిపై ఆధారపడి ఉంటుందని స్వరణ్‌సింగ్ అన్నారు. ఇంత వరకూ వచ్చిన సూచనల మేరకు ఈ విషయమై అమెరికాలో పారిస్‌లో ద్విపక్షంగా చర్చించాలని ఉత్తర వియత్నాం భావిస్తున్నది అన్నారు

అమెరికా సాగిస్తున్న బాంబు దాడులు, రసాయనిక యుద్ధంవల్ల అడవులు, రబ్బరు తోటలు, ఇతర వృక్ష సంపద సర్వనాశనమవుతున్నదని శ్రీ కృష్ణకాంత్ అన్నారు.

210 లక్షల బాంబు బిలాలు

అక్కడ భూమిపై 210 లక్షల బాంబు బిలాలున్నాయి. దీనివల్ల రైతులకు ఎంతో నష్టం కలుగుతున్నదని వారు తాత్కాలికభృతి ఇంకా పెంచే విధంగా ఆలోచించాలని, ప్రభుత్వానికి కార్యావరణ కమిటీకి తెలియజేసే, దానిపై కార్యావరణ కమిటీ చర్చించి సమగ్ర సంబంధించి నిర్ణయం ఏమైనా తీసుకుంటే ఆ నిర్ణయాలను ప్రతి ఫ్యాక్టరీలో వుండే కార్మికులు యూనియన్లకు నేరుగా తెలియజేయడం జరుగుతుంది.

అంతవరకు సమ్మె పరిస్థితిలో ఎట్టి మార్పు వుండదని, కార్మికులు, వారి యూనియన్లు గుర్తించవలసిందిగా శ్రీ జోస్యభట్ల ప్రకటనలో కోరారు.

సిమెంటు కార్మికుల సమ్మె కొనసాగింపు

శ్రీ జోస్యభట్ల ప్రకటన

విజయవాడ, ఆగస్టు 18

సిమెంటు కార్మికులు దేశవ్యాపితంగా సమ్మెను జయప్రదంగా కొనసాగించుకున్నందుకు ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్మికులను అభినందిస్తూ ఒక ప్రకటన చేశారు.

శ్రీ జోస్యభట్ల నేటి ఉదయం ఢిల్లీలోని ఎ. ఐ. టి. యు. సి. కార్యాలయానికి టెలిఫోను జేసి సిమెంటు కార్మికుల సమ్మె పరిస్థితిని తెలుసుకొన్న అనంతరం ఈ ప్రకటన జేశారు.

ఆ ప్రకటనలో ఇలా తెలిపారు:

ఈ రోజు ఆంధ్రలో ఒకటి, రెండు చోట్ల కేంద్ర మంత్రి భాదిల్కార్ ప్రకటన ఆధారంగా సమ్మెను విరమించినట్లు వచ్చిన వార్తలు విచారకరమైనవి.

భాదిల్కార్ ప్రకటన మీద కేంద్ర కార్యావరణ కమిటీ ఎట్టి నిర్ణయం తీసుకోలేదు సమ్మెను కొనసాగించుటకే నిర్ణయించింది.

సిమెంటు పరిశ్రమ మేనేజ్‌మెంట్ల సమావేశం యీ రోజు, నేడు బొంబాయిలో జరుగుతున్నదని వారు తాత్కాలికభృతి ఇంకా పెంచే విధంగా ఏదైనా తీసుకొని, ప్రభుత్వానికి, కార్యావరణ కమిటీకి తెలియజేసే, దానిపై కార్యావరణ కమిటీ చర్చించి సమగ్ర సంబంధించి నిర్ణయం ఏమైనా తీసుకుంటే ఆ నిర్ణయాలను ప్రతి ఫ్యాక్టరీలో వుండే కార్మికులు యూనియన్లకు నేరుగా తెలియజేయడం జరుగుతుంది.

అంతవరకు సమ్మె పరిస్థితిలో ఎట్టి మార్పు వుండదని, కార్మికులు, వారి యూనియన్లు గుర్తించవలసిందిగా శ్రీ జోస్యభట్ల ప్రకటనలో కోరారు.

రెండవరోజుకు చేరిక

విజయవాడ, ఆగస్టు 18

విజయవాడలోని ఆంధ్ర సిమెంట్‌కంపెనీ మంగళగిరిలోని కృష్ణా సిమెంట్ కంపెనీల కార్మికులసమ్మె నేడు రెండవ రోజు విజయవంతంగా జరిగింది.

సమ్మె ప్రశాంతంగా కొనసాగుతున్నది సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల నిరవధిక సమ్మె దేశవ్యాపితంగా నిన్న ప్రారంభమైన విషయం పాఠకులకు విదితమే.

బసంత్‌నగర్ సిమెంట్ కార్మికుల సమ్మె

గోదావరిఖని, ఆగస్టు 18

ఇక్కడకు సమీపంలోని బసంత్‌నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు, క్వారీ కార్మికులు 17 వ తేదీ నుండి మూడోకి నూరు పాళ్ళు సమ్మెలో పాల్గొన్నారు.

ఎ. ఐ. టి. యు. సి. నాయకులు శ్రీ దాసుకర్రావు, బి. ఎన్. టి. యు. సి. నాయకులు శ్రీ రఘుగాములు దేశవ్యాపితంగా సిమెంటు కార్మికులు జరుపుతున్న సమ్మె పోరాటాన్ని వివరించి, కార్మికులు దక్కంగా నిలిచి సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

మాస్కోకు ఇస్కస్ ప్రతినిధివర్గ పయనం

హైదరాబాద్, ఆగస్టు 18

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు శ్రీ పి. రంగారెడ్డి నాయకత్వాన ఆగుస్టులో కూడిన ఇస్కస్ ప్రతినిధివర్గం నేడు మాస్కో బయలుదేరి వెళ్ళింది.

భారత-సోవియట్ ఒప్పందం ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొనడానికి ఈ ప్రతినిధి వర్గాన్ని సోవియట్ ఆహ్వానించింది. ఈ ప్రతినిధివర్గం ఆగస్టు 20 వ తేదీన ఢిల్లీ నుంచి బయలుదేరి తుంది.

గనులలో సంవత్సరానికి 2500 తీవ్ర ప్రమాదాలు

రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యులు కళ్యాణరాయ్ ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 18

దేశంలోని గనులలో సంవత్సరానికి 2500 తీవ్రమైన ప్రమాదాలు. 50 000 చిన్న ప్రమాదాలూ జరుగుతున్నాయని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కళ్యాణరాయ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

వారి ఆందోళనలో తాము పాలు పంచుకుంటున్నామనీ, ప్రమాదాల నివారణకి ట్రేడ్‌యూనియన్‌లతో కలిసి జరిగిన చర్చలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామనీ కార్మిక మంత్రి శ్రీ భాదిల్కార్ అన్నారు.

దాదాపు ప్రతిరోజూ గనులలో ఏదో ఒక దాదాపైన ప్రమాదం జరుగుతూందని శ్రీ కళ్యాణరాయ్ అన్నారు గనుల భద్రత సంస్థను బలోపేతం చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు.

గనులలో ప్రమాదాల స్థాయిని తీవ్రంగా పరిశీలించవలసి వుందని శ్రీ భాదిల్కార్ అన్నారు. గనుల భద్రతా సంస్థను బలోపేతం చేయవలసివుంది. గనులలో భద్రత జరుగుతున్న మూడవ మహాసభలో యీ విషయం పరిశీలించబడుతుంది. భద్రతా సంస్థలోని అత్యధిక నైపుణ్యంగల కొంత మంది ప్రస్తుతం కోకింగ్ బొగ్గుగనులలోకి తీసుకోబడ్డారు. ప్రభుత్వం యీ పనిని నిరోధించలేదు అని భాదిల్కార్ చెప్పారు

భద్రతా పర్యటన గనులలో ట్రేడ్ యూనియన్లతో సహకరించాలని శ్రీ సుబ్రహ్మణ్యం మీనన్ చేసిన సూచనను మంత్రి అంగీకరించారు.

పౌడ్రోర్స్‌తో చర్చలపై వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

సోవియట్ అధ్యక్షులు పోడ్గోర్నీ గత జూన్ 1వ తేదీన పోలోచెదెస్కా కలిశారని తాజాగా ఆగిన సంవత్సరంలో రామ ఆయనతో అనేక అంతర్జాతీయ సమస్యలు గూర్చి, ఉభయ దేశ సంబంధాల గూర్చి చర్చించారని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు రాజ్యసభలో తెలిపారు

ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా అయన పై విషయం చెప్పారు.

కరువు నివారణ, ఆహార సమస్యలపై

ఆగస్టు 28నుండి సెప్టెంబరు 2 వరకు రాష్ట్రవ్యాపితంగాదర్నాలు, నిరాహారదీక్షలు

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంపిలుపు

విజయవాడ, ఆగస్టు 18

రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర దుర్భిక్ష పరిస్థితులదృష్ట్యా కరువునివారణపనులు పెద్దఎత్తున ప్రారంభించాలనీ, రుణాలు, శిస్తుల వసూళ్ళు నిలుపుదల చేయాలనీ, గంజి కేంద్రాలను ప్రారంభించి ప్రజల ప్రాణాలను కాపాడాలనీ డిమాండ్ చేస్తూ ఆగస్టు 28 నుండి సెప్టెంబరు 2 వరకు ప్రభుత్వ కార్యాలయాలముందు పెద్ద ఎత్తున ధర్నాలు, నిరాహార దీక్షలు కొనసాగించాలని ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం పిలుపునిచ్చింది.

తర్వాత రాష్ట్ర వ్యాపిత పికెటింగ్‌కై తయారుగా వుండవలసిందిగా పిలుపు నిచ్చింది.

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం యీనెల 17 వ తేదీన విజయవాడలో సంఘాధ్యక్షులు శ్రీ కొండు సుబ్బారావు అధ్యక్షతన జరిగింది.

కార్యవర్గం తన తీర్మానంలో యింకా యిలా తెలియచేసింది:

రాష్ట్రంలో దుర్భరమైన అనావృష్టి వలన తీవ్ర కరువు పరిస్థితులేర్పడినాయి. పంటలు దెబ్బతిని పైటు చేయబడి పండక కొద్దిదెబ్బలూ మొండిపోతున్నాయి. ప్రజలకు త్రాగ నీరు, పశువులకు నీరు, చేతి పనులు కరువైనాయి. ప్రజలు తిండి గింజలకు కరువు పడుతున్నారు. ఏమీ వసులేక నిర్యాణ పడుతున్నారు. ఆకలి చావులు ప్రారంభమయ్యాయి.

రెండోవైపున రాష్ట్రవ్యాపితంగా ఆహార ధాన్యం ధరలను నిర్ణయించలేదు. ఎవరికంగా ఎందుకిస్తున్నారు. కిలోదియ్యం రు. 1.50 మొదలు రు. 1.75 పైసల వరకు అమ్ముతున్నారు. వస్త్రదినుసులు, నూనెలు, చింతపండు, బెల్లం, పత్తికాయ, పిప్పినాయిలు, ఇతర తినితాలసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి

పంట కర్యాల నివయంలో రైతు దగ్గర బస్తా రు. 30 లకు కొని, యీ రోజు రు. 70 వరకు అమ్ముకున్నారు అటు పండించే సాధారణ రైతులు, యిటు కొని తినే పేదలు యిద్దరూ మిల్లు యజమానులు, దళారీ స్వాములతో దగ్ధాగింగా దోపిడీ చేయబడుతున్నారు.

ప్రభుత్వం దుస్థితులను మిల్లు యజమానులకు అనుకూలమైన విధానాలను అవలంబిస్తూ అటు సాధారణ ప్రజలనూ యిటు పేదలను దెబ్బతీసి దోచుకోవడానికి అవకాశాన్ని కలిగిస్తున్నది. ఇది ఎంత దుర్మార్గము సహించరాని విషయము. పెంచవలసి ప్రభుత్వం తన దుర్విధానాలను మార్చుకొని, సాధారణ ప్రజలపై భారం పడకుండా రాష్ట్రంలో పరిస్థితి లేర్పడులాయని సమర్థించుకుంటున్నది. ఆకలిరోగం మరి మరి మారే పేదలు, వారి సమస్యలను పరిష్కారంలేకుండా ప్రభుత్వం శ్రీరంగనీతులు చెబుతూవున్నారు. చేయలుసుకుపోకుండా కూర్చొని. ఆకలి చావులు వస్తూనేవుంటాయి. పరిస్థితులు చేయిదాటిన తర్వాత ఎవరిని నిందించినా ప్రయోజనంలేదు. అందువల్ల

(మిగతా 7 వ పేజీలో)

రు. 438 కోట్ల ఆదాయపుపన్ను బకాయిలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ఈ సంవత్సరం మార్చి 31 లోపే వరకు ప్రభుత్వానికి ముట్టాల్సిన ఆదాయపు పన్ను బకాయిలు రు. 438 కోట్లున్నాయని, నేడు లోకసభలో ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ తెలియచేశారు

ప్రత్యక్ష పన్నుల బకాయిలను వసూలు చేయడంలో ప్రభుత్వం తీసుకొన్న చర్యలను గురించి, దాదాపు 25 విషయాలను సభ్యులడిగిన అనేక ప్రశ్నలకు సమాధానమిస్తూ, వాంఛనీయమైన పరిస్థితులను ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని తెలిపారు.

ఈ సమస్య చాలా తీవ్రమైందని అంగీకరిస్తూ అయితే ప్రభుత్వం యిప్పుడు సమస్యలేనంత తీవ్రమైంది గాదని అన్నారు.

పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరా

నిలిపివేతపై అమెరికా భారత్‌కు హామీ యివ్వలేదు

రాజ్యసభలో స్వరణ్‌సింగ్ సమాధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరా నిలిపివేయమని అమెరికా, భారత ప్రభుత్వానికి ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వలేదని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు రాజ్యసభలో తెలిపారు.

శ్రీ ఎస్. జి. గోరే అడిగిన ప్రశ్నకు సమాధానంగా అయన పై విషయం చెప్పారు.

మాకు పాకిస్తాన్‌కు సరఫరా చేసే ఆయుధాలు భారత్‌కు వ్యతిరేకంగా ఉపయోగించబడవని లోగడఅమెరికా హామీఇచ్చినప్పటికీ, అమెరికా అందచేసిన ఆయుధాలు, తమకు సహకరించక సహకారాలు దుర్వినియోగం కాలేదనాయని అనేక మంది సభ్యులు తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు.

అలాంటి హామీలనన్నమాదాని గనులలో జరిగిన పరిణామాలు స్పష్టంగా తెలుపు

(మిగతా 2 వ పేజీలో)

కేరళలో కాలేజి సిబ్బందికి ప్రభుత్వంచే జీతాల చెల్లింపు

మేనేజ్ మెంట్, ప్రభుత్వ ప్రతినిధుల ఒప్పందం

తిరువనంతపురం, ఆగస్టు 17

ఈ రోజు జరిగిన ఒప్పందం ప్రకారం అన్ని ప్రైవేటు కాలేజీలలో పని చేస్తున్న సిబ్బందికి ప్రభుత్వమే నేరుగా జీతాలను చెల్లిస్తుందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమేనన్ నేడు ప్రకటించారు.

ప్రైవేటుకాలేజీలు యాజమాన్యాలు, ప్రభుత్వాల మధ్య యీ రోజు కుదిరినఒప్పందం వలనాలను వివరిస్తూ విలేకరులకు ముఖ్యమంత్రి తెలియచేస్తూ అన్ని కాలేజీలను స్వాధీనపరచుకునే త్వరలో పునఃప్రారంభించటం జరుగుతుందన్నారు.

జీతాలు నేరుగా చెల్లించే బాధ్యతను స్వీకరించిన దృష్ట్యా టీచర్ల నియామకానికి సంబంధించినిబంధనలపరిశీలన కమిటీని ఏర్పాటు చేసేందుకు రెండు పక్షాలు అంగీకరించాయని ముఖ్యమంత్రి అన్నారు.

సెలక్షన్ కమిటీలో యిద్దరు మేనేజ్‌మెంట్ ప్రతినిధులుంటారు. యూనివర్సిటీ అనాదంలో కాలేజీల ప్రిన్సిపాల్సు, శాసనసభలు ప్రొఫెసర్ల కేటగిరిలుండేటట్లు కమిటీలో మేనేజ్‌మెంట్ నామినేట్ చేస్తుంది.

మరో సభ్యుడిని మేనేజ్‌మెంట్ ఎన్నుకునే ప్రభుత్వ కార్యదర్శిలేక జిల్లా కలెక్టర్‌ను ప్రభుత్వంనేమించాల్సుంది. ఐదవ సభ్యుడిని యూనివర్సిటీ తరపున పనే విశ్వవిద్యాలయం నుండి మేనేజ్‌మెంట్ ఎన్నుకుంటుంది.

ఒప్పందం ప్రకారం విద్యార్థుల నుండి వసూలు చేసిన మొత్తం జీతాన్ని, జరిమానాలను ప్రభుత్వానికి మేనేజ్‌మెంట్లు జమ కడతాయి.

ప్రైవేట్ కాలేజీలలో ట్యూషన్ ఫీజులను ప్రభుత్వ కాలేజీకి ట్యూషన్ ఫీజులస్థాయికి తగ్గించటానికి అంగీకరించిన దృష్ట్యా కాలేజీ సిబ్బంది వేతనాలను ప్రభుత్వం చెల్లిస్తుంది.

ప్రభుత్వంమేనేజరుగా వేతనాలుచెల్లించటం వల్ల ప్రభుత్వంపై అదనంగా రు. 2 కోట్ల మేరకు భారంపడుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

గొంది వెంకటేశ్వరరావు అరెస్టు

గన్నవరం సబ్ ఇన్‌స్పెక్టర్ దుర్చర్య

విజయవాడ, ఆగస్టు 17

గన్నవరం బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గొంది వెంకటేశ్వరరావును గన్నవరం పోలీసు సబ్- ఇన్‌స్పెక్టర్ 17 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు తాలూకా కచ్చేరి వద్ద అరెస్టు చేశారు.

గతంలో గన్నవరం సబ్-ఇన్‌స్పెక్టర్ విపిన సందర్భాలలో అమలుజరిపిన ప్రజా వ్యతిరేక పైకిటులను, అవినీతికర వైఖరులను ఎదుర్కొని ప్రజల తరఫున శ్రీ వెంకటేశ్వరరావు పిలబడ్డారు. అప్పటి నుండి అయినవల్ల గన్నవరం సబ్‌ఇన్‌స్పెక్టర్ కక్ష వహించి పగ సాధించాలనే దృష్టితో యీ చర్యకు పాల్పడ్డారు.

దావాడిగూడెంలో యిటీవల స్థానికంగా చిన్న తగాదా జరిగింది. దానిలో ఎలాంటి ప్రమేయం లేని వెంకటేశ్వరరావుకు సంబంధించి దానిని సాకుగా తీసుకుని ఆ కేసులో శ్రీ వెంకటేశ్వరరావును ముద్దాయిగా చేర్చి అరెస్టు చేయటం జరిగింది.

అంజనేయశాస్త్రి ఖండన

గన్నవరం సబ్-ఇన్‌స్పెక్టర్ విరవరుగా చర్యకు జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి పి. యస్ ఆర్. అంజనేయశాస్త్రి ఖండిస్తూ వెంటనే శ్రీ వెంకటేశ్వరరావును బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సబ్-ఇన్‌స్పెక్టర్‌యొక్క యీ అక్రమ చర్యకు నిరసించ వలసిందిగా ప్రజాతంత్రవాదులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వెంటనే సై అధికారులు జోక్యం చేసుకుని యీ అన్యాయాన్ని అరికట్టాలని శ్రీ అంజనేయశాస్త్రి కోరారు.

ఆహారధాన్యాల పంపిణీకి చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 17

వర్షాలు ఆలస్యంగా పడటంవల్ల ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఆహారధాన్యాల పంపిణీ, సరఫరా, ధరలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలను తీసుకున్నది.

ఇటీవల జరిగిన రాష్ట్రప్రభుత్వాలప్రధాన కార్యదర్శుల సమావేశంలో యీ చర్యలను చర్చించి వెంటనే అమలు పరిచేందుకు ఆమోదించటం జరిగింది.

ప్రభుత్వ ఆహార ధాన్యాల పంపిణీ వ్యవస్థను మెరుగుపరచటం, ఆత్యవసర నిబంధనల పన్నులను తగ్గించి వివిధ వస్తువులపై ధరలు తీసుకోవటం, ఆహారధాన్యాల దిగుమతి వైపు లక్ష్యం ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాల ప్రచారం చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను ఆహార మంత్రిత్వశాఖ కార్యదర్శి కోరారు.

శాఖ దిశోల్లంఘనద్వారా ఆహార ధాన్యాలను దాచుకుని వున్నవారికే పంపిణీ చేయటం, దాని కొరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో జనాభాలెక్కలను చేరించి అవసరమయిన వారికి కార్డులు యివ్వాలి.

షెడ్యూలు కులాల అభివృద్ధికి కమిటీ

లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 17

షెడ్యూలు కులాల, దాతుల అభివృద్ధికి అవసరమయి ఆర్థిక-సామాజిక సర్వాలను సూచించేందుకు ప్రత్యేక పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయటం జరిగిందని విద్యాశాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయున్ కబీర్ నేడు రాజ్యసభలో తెలియచేశారు.

అస్పృశ్యత నివారణకు ఉద్దేశించిన చట్టాన్ని దుర్వినియోగం అయ్యే విషయాన్ని పార్లమెంటు పరిశీలిస్తుందని శ్రీ కబీర్ అన్నారు. షెడ్యూలు జాతుల, తెగల కమిషనర్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ హరిజనులపై అత్యాచారాల సమస్యను అధికారుల సంస్థ పరిశీలిస్తుందన్నారు. ఈ సంస్థలో హరిజన అధికారి కూడ వుంటారు.

నివేదికలో సిఫార్సులను అమలుపరచేందుకు కమిటీలను ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించటం జరిగిందని మంత్రి అన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమల అవకాశాలు

మంత్రి వెంగళరావు వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 17

రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చేలా చేయడం నిర్వహణ భారం ఎంతో అధికంగా వుందని, ప్రయివేటు, వస్త్రీకరణల్లోనిపారిశ్రామికులు ముందుకువచ్చి ఈ అపూర్వ అవకాశం వినియోగించుకోవాల్సి వుందని. నేడిక్కడ పరిశ్రమశాఖ మంత్రి శ్రీ జె. వెంగళరావు తెలియచేశారు.

హిందుస్థాన్ మెషిన్ టూల్స్‌ప్రెస్ విభాగానికి ప్రారంభోత్సవం చేస్తూ త్వరలో పారిశ్రామికులను సమావేశపరచి, ఈ సమస్యను వారి ముందు పుంచుతామని ఆయన అన్నారు.

జిల్లాల వారీగా స్థాపించాల్సిన పరిశ్రమల ప్రతిపాదన విషయంలో చర్చించడం జరుగుతుందని తెలియ జేశారు.

అగస్టు 20 న ఇరాక్ విదేశాంగ మంత్రి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ఇరాక్ విదేశాంగమంత్రి సయ్యద్ అబ్దుల్ కాదిర్ ఈ నెల 20 వ తేదీన ఢిల్లీ వస్తారు.

భారతలో ఆయన ఆరురోజులపాటు పర్యటిస్తారు. విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తో ఆయన చర్చలు జరుపుతారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించిన ప్రభుత్వ ఆదేశం ఇరాక్, పశ్చిమ దేశాలకు చెందిన దా. పి. సి సూనె రంగనాథ్‌ని జాతీయం చేసిన తర్వాత ఇరాక్ నుండి వెంచున్నర లక్షం టన్నుల క్రూడ్ ఆయిల్ కొనేందుకు భారత్ ఇటీవలనే ఒప్పందం చేసుకుంది. దానితో సూనె వస్త్రకర్మాగారంలో దానిని వినియోగిస్తారు.

పన్నుల చట్టం సవరణ బిల్లుకు లోక్‌సభ తోడ్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 17

సెలెక్ట్ కమిటీ సిఫారసుల మేరకు నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టబడిన పన్నుల సవరణ బిల్లును సూత్రప్రాయంగా వలసపోరు సభ్యులు సమర్థించారు.

అయితే బిల్లు లక్ష్యాన్ని దెబ్బతీసే కొన్ని లొసుగులు ఇందులో వున్నాయని కొందరు సభ్యులు విమర్శించారు.

పెద్ద నోట్ల రద్దుమదిని రద్దుచేయాలన్న వాంఛూ కమిటీ సిఫారసును ప్రభుత్వం ఆమోదించకపోవటాన్ని సభ్యులు విమర్శించారు.

బిల్లును ఆర్థికమంత్రి శ్రీ వై.బి. చవాన్ ప్రతిపాదించారు.

బిల్లుపై జరిగిన చర్చకు శ్రీ చవాన్ రేపు సమాధానమిస్తారు.

అనుమానంపై భార్యను హత్య చేసిన భర్త

మంగళగిరి, ఆగస్టు 17

గుంటూరు జిల్లాలో పెదవడ్లపూడిలో ఆగస్టు 15 వ తేదీ చెల్లాచారు రూమున కొండూరు షేకలి (60) అనే వ్యక్తి తన భార్య పాప్రూజ్యం (55)ను కత్తితోపొడిచి చంపాడు.

భార్య ప్రవర్తనను అనుమానించి షేకలి యీ హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. షేకలిని పోలీసులు అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు. (ఏఎన్.)

పంచాయితీ సమితులను రద్దు చేయాలి

శాసనసభలో శ్రీ బద్దం ఎల్లారెడ్డి డిమాండ్

హైదరాబాద్, ఆగస్టు 18

పంచాయతీరాజ్ వ్యవస్థ చేర్పడినప్పటి నుంచి సమితులు కక్షలకు, అవినీతికు, గ్రూపులకు నిలయంగా తయారై ప్రజలకు కాంతి లేకుండాపోయిన దృష్ట్యా సమితులను తక్షణమే రద్దు చేయాలని కమ్యూనిస్టు పక్ష సభ్యులు శ్రీ బద్దం ఎల్లారెడ్డి ఈ నెల 14 వ తేదీన శాసనసభలో కోరారు.

సమితి అధ్యక్షులుగా శాసన సభ్యులు కొనసాగకుండా నిషేధించే పంచాయితీల, సమితుల, జిల్లా పరిషత్తుల చట్టం సవరణ ముసాయిదాను ప్రాంతీయ సంఘానికి నివేదించడానికి నేటి సాయంత్రం జరిగిన సభ ఆమోదించింది.

పంచాయతీ మంత్రి శ్రీ హయగ్రీవాచారి సభ అనుమతిని కోరుతూ ప్రవేశపెట్టిన సవరణ చట్టంపై ప్రసంగిస్తూ శ్రీ ఎల్లారెడ్డి పై విధంగా అన్నారు.

సమితి ఎన్నికలలో జరుగుతున్న ఘోరాలను శ్రీ ఎల్లారెడ్డి సోదాహరణంగా వివరించారు.

ఈ నెల 7 వ తేదీన కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సమితి ఎన్నికలు జరిగాయి.

ఆ ఎన్నికలలో తమ గ్రూపువారు గెలవలేకనే దృష్టిలో కోరంలేకుండా చేయడానికై కొందరు వ్యక్తులు అక్కడి డూర్పొని, పందాలు రికార్డు చేసి పంచాయతీ కార్యాలయంలో కారంపొడివల్లి ఇద్దరు సర్పంచులను ఎత్తుకుపోయారు. వారు ఒక వ్యక్తిలే ఈ విధంగా చేస్తున్నారు.

తమ గ్రూపు మనిషి సమితి అధ్యక్షులుగా ఎన్నికయ్యే అవకాశం లేనికారణంగా కారంలేకుండా చేసి ఎన్నికలు వాయిదా వేయించాలని దృష్టితో ఈ విధంగా చారం చల్లడం జరిగింది.

ఈ విధముగా ఎన్నికలు నిర్వహించడానికి వచ్చిన అధికారులుకూడ రిపోర్టు యివ్వలేదని శ్రీ ఎల్లారెడ్డి అన్నారు.

శ్రీ ఎల్లారెడ్డి ప్రసంగం వినపడ్డున్న సమయంలో కాంగ్రెసు సభ్యులు శ్రీ జనార్దన రెడ్డి జోక్యం కల్గించుకొని కోరం లేకుండా హుజూరాబాద్ సమితి ఎన్నికలు జరుపడానికి వాయిదా వేయించాలని దృష్టితో ఈ విధంగా చారం చల్లడం జరిగింది.

ఈ విధముగా ఎన్నికలు నిర్వహించడానికి వచ్చిన అధికారులుకూడ రిపోర్టు యివ్వలేదని శ్రీ ఎల్లారెడ్డి అన్నారు.

శ్రీ ఎల్లారెడ్డి ప్రసంగం వినపడ్డున్న సమయంలో కాంగ్రెసు సభ్యులు శ్రీ జనార్దన రెడ్డి జోక్యం కల్గించుకొని కోరం లేకుండా హుజూరాబాద్ సమితి ఎన్నికలు జరుపడానికి వాయిదా వేయించాలని దృష్టితో ఈ విధంగా చారం చల్లడం జరిగింది.

కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ పంచా సత్యనారాయణ ప్రసంగిస్తూ సరసింహం కమిటీ నివేదిక రానున్న తరుణంలో ఈ బిల్లు అప్రస్తుత మన్నాడు తొందరపాటుగా ఈ బిల్లు తెస్తున్నారని ఆయన విమర్శించారు.

శ్రీయుతులు శ్రీనివాసులురెడ్డి, విహెచ్. వరసరావమానాయుడు, టి. పురుషోత్తమరావు, తదితరులు చర్చలో పాల్గొన్నారు.

పంచాయతీ వ్యవస్థపై పరిశీలన జరిపిన సరసింహం కమిటీ నివేదిక వల్ల ఆవ్యం కలుగకుండా ఉండడానికే సవరణను తీసుకరావడం జరుగుతున్నదని చర్చకు మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి సమాధానం చెప్పారు.

ఆ తరువాత శాసనసభ సంఘానికి సవరణ చట్టాన్ని నివేదించడానికి సభ అంగీకరించింది.

కృష్ణలంకలో బహిరంగ సభ

విజయవాడ, ఆగస్టు 12

భారత-సోవియట్ మైత్రి ఒప్పందం ప్రచారవార్షికోత్సవం సందర్భంగా ఇన్కిలాబ్ అధ్వర్యాన నేడిక్కడ కృష్ణలంకలో బహిరంగ సభ జరిగింది.

సభకు అధ్యక్షత వహించిన వాణిజ్య పన్నుల శ్రీ లక్ష్మీపతిశాస్త్రి ప్రసంగిస్తూ భారత - సోవియట్ స్నేహం విశిష్టమైనదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్సు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కేశవరావు ప్రసంగిస్తూ మైత్రి ఒప్పందం భారత ఉపఖండంలోనూ, ప్రపంచంలో శాంతి కాపాడుటకు తోడ్పడుతుందని అన్నారు.

కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ చిన్న తిరుపతిరావు ప్రసంగిస్తూ బంగ్లా విముక్తికి ఒప్పందం సహాయపడిందన్నారు.

పట్టణ ఇన్కిలాబ్ ప్రధాన కార్యదర్శి శ్రీ పమిడిపాటి ఆదాం ఇన్కిలాబ్ అధ్యక్షత వహించారు.

తరువాత వంచాయితీ రాజ్ వ్యవస్థలో సమగ్రమైన మార్పులు తీసుకరావాలని, పదవుల పంపకం కోసరమే ఈ బిల్లుతీసుకవస్తున్నారని శ్రీ సి. వి. కె. రావు విమర్శించారు.

కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ పంచా సత్యనారాయణ ప్రసంగిస్తూ సరసింహం కమిటీ నివేదిక రానున్న తరుణంలో ఈ బిల్లు అప్రస్తుత మన్నాడు తొందరపాటుగా ఈ బిల్లు తెస్తున్నారని ఆయన విమర్శించారు.

శ్రీయుతులు శ్రీనివాసులురెడ్డి, విహెచ్. వరసరావమానాయుడు, టి. పురుషోత్తమరావు, తదితరులు చర్చలో పాల్గొన్నారు.

వంచాయితీ వ్యవస్థపై పరిశీలన జరిపిన సరసింహం కమిటీ నివేదిక వల్ల ఆవ్యం కలుగకుండా ఉండడానికే సవరణను తీసుకరావడం జరుగుతున్నదని చర్చకు మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి సమాధానం చెప్పారు.

ఆ తరువాత శాసనసభ సంఘానికి సవరణ చట్టాన్ని నివేదించడానికి సభ అంగీకరించింది.

త్వరలో భారత్-సోవియట్ జాయింట్ కమిషన్ ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 17

భారత్-సోవియట్ యూనియన్‌ల మధ్య ఆర్థిక, సాంకేతిక, విజ్ఞాన శాస్త్ర రంగాలలో సహకారాన్ని మరింత దృఢతరం చేసేందుకు త్వరలో ఉన్నతాధికారం గల జాయింట్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తారు.

ఈ కమిషన్‌లో పుండే భారతదేశపక్షానికి ప్రణాళిక శాఖామంత్రి శ్రీ డి. పి. ధార్ నాయకత్వం వహించవచ్చును.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సెప్టెంబర్‌లో జరిపిన సోవియట్ పర్యటన సందర్భంగా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

జాయింట్ కమిషన్ ప్రతిపాదనను యీ రోజు కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. యీ రోజు మంత్రివర్గ సమావేశంలో రెండు దేశాల మధ్య సహకారాన్ని సమీక్షించడం జరిగింది.

ప్రభుత్వంలో యీ విషయమై చర్చించేందుకు సోవియట్ పరిశ్రమల మంత్రి నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం ఇక్కడకు వచ్చింది.

ఉక్కు ఫ్యాక్టరీల్లో రిక్రూట్ మెంట్లు

మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17

ఏ ఉక్కు ఫ్యాక్టరీలో కూడా నిర్వహణాధికారుల పదవులను ఖాళీగా వుంచకుండా వుండేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ మోహన్ కుమార మంగళం నేడిక్కడ చెప్పారు.

తన మంత్రిత్వ శాఖకు చెందిన పార్లమెంట్ సంప్రదింపుల కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా హామీ ఇచ్చారు.

రిక్రూట్‌మెంట్ విధానాన్ని ప్రస్తావిస్తూ, అఖిల భారత స్థాయిలో, అర్హత్ పైకి మెంట్లు ఇవ్వడంద్వారానిర్వహణాధికారులపదవులను భర్తీచేయడం జరిగిందని, నెలకు రు. 500 కంటె తక్కువ వేతనాలగల అధికార్ల పదవులను ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్‌ద్వారా భర్తీచేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

ప్రస్తుతానికి 47 వేల టన్నుల ఉక్కు దిగుమతి చేసుకొనడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు.

గోయంకా

(1 వ పేజీ తరువాయి)

సమాధానానికి ప్రశ్నకు ఏలాటి సంబంధం లేదని అన్నారు.

శ్రీ రావు నిరేంద్ర సింగ్, రెండు గ్రూపులకు చెందిన అన్ని కంపెనీలకు సంబంధించి సి. బి. ఐ. విచారణ వివరాలను అడుగుతున్నారని వివరణ ఇచ్చారు.

కాంగ్రెస్ ఎన్నికల పథకానికి ఎన్నికల పోస్టర్లు ముద్రణలో ఈ కంపెనీలో దేనికైనా బాధ్యత ఉందా? ఆదాయపన్నుకు ఎగవేతలు, దొంగ ఆదాయాలు, బకాయిలు ఎగవేతలు వంటి అవినీతిపనులకు ఈ కంపెనీలో ఏదైనా పాల్పడిందా? అని రాసు తెలుసుకోగోరుతున్నట్లు సభ్యుడు చెప్పారు.

అయితే మంత్రి రామనాథ గోయంకాకు సంబంధించి తన పాత సమాధానాన్నే తిరిగి తిరిగి చెప్పడంలో అసలు విషయాన్ని సభ్యులు వివరించారని శ్రీ ఏలూచౌడి అన్నారు. రావు నిరేంద్రసింగ్ నిర్దిష్టమైన ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిందిగా స్పీకర్ మంత్రిని కోరారు.

దానిపై మంత్రి రాసు కె.పి. గోయంకా గ్రూపుకు సంబంధించి ఏ సమాచారానైనా ఇవ్వగలనని, అయితే అది కావాలంటే సభ్యులు వేరే ప్రశ్నను ఇవ్వాల్సి ఉంటుందన్నారు.

స్పీకర్: మంత్రిగారూ! ఈ ప్రశ్న ఏ గోయంకా గ్రూపుకు సంబంధించింది అని ఎలాటి అనుమానం మీకు ఏర్పడిందో ఆ ప్రశ్నను మీరు తిరిగి మీ సచివాలయానికి పంపుతుండాల్సింది. అప్పుడు మేం సభ్యుడి నుండి వివరణ కోరుతుండేవాళ్ళం కాని మీరు ప్రశ్నను ఆమోదించారు. ఇప్పుడేమో ఏ గోయంకా గ్రూపుకు సంబంధించిన ప్రశ్నో మీకు తెలియదనిఅంటున్నారు.

ప్రభుత్వం గనక ప్రశ్నకు సమాధానం చెప్పడానికి కొంత సమయం కావాల్సిందని భావిస్తే ఆ విధంగా వ్యవధి ఇవ్వవచ్చునని స్పీకర్ సూచించారు. ఈ విషయం ఇటీవలే రాజ్యసభలో లేవనెత్తబడినందువల్ల ఇది కూడ రామనాథ గోయంకా గ్రూపుకు చెందినదిఅయివుండవచ్చునని, సూచించారన్నారు.

ప్రశ్న నిన్నటికంటే తరువాతఅందించిందని సమాచారం సేకరణకు వ్యవధి కావాలని మంత్రి అన్నారు.

శ్రీ ఎస్. ఎస్. మిశ్రా స్పీకర్ ప్రతిపాదనకు బలపర్చారు. సంస్థ పిటుంచాల వ్యవహారాలపై కమిషన్ ఆర్. సి. గోయంకా గ్రూపు కంపెనీలకు సంస్థ పిటుంచాల ఆదేశాలలో చెప్పినందువల్ల మంత్రి ఈ ప్రశ్నకు వ్యవధి చెప్పడం లేదని అన్నారు. అవసరమైతే కొంత వ్యవధి రీజుకోవచ్చని ప్రతిపక్ష సభ్యులు అంగీకరించారు.

ఈ దశలో శ్రీ నిరేంద్ర సింగ్ వివరణ యిస్తూ సెంట్రల్ గోయంకా గ్రూపుల కంపెనీలకు సంబంధించిన సమాచారం కావాలని వాటి మధ్యగల సంబంధాలను గురించి కూడా చెప్పాలనీ కోరారు అప్పుడు సమాధానం చెప్పాల్సిందిగా మంత్రిని స్పీకర్ కోరారు.

అనేక కంపెనీలపై తేసులు

మంత్రి సమాధానమిస్తూ తమ శాఖకు అందిన సమాచారం ప్రకారం కె. సి. గోయంకా గ్రూపుకు చెందిన అయిదు కంపెనీలపై ఎగుమతి దిగుమతుల కంట్రోల్ పట్టణాధికారి సి. బి. ఐ కేసులు నమోదైనాయని ఉంకన్ ఫ్రిడర్స్ కూడా ఇందులో ఒకటని చెప్పారు.

ఆనిడుగా కేబుల్స్ సంస్థపైకూడా నిదేశ వాణిజ్య మంత్రిత్వ శాఖనుండి తమ శాఖకు వివరాలు అందాయని ఆ విషయమై తాము తగిన చర్యలకై దానికి సంబంధించిన మంత్రిత్వ శాఖకు నివేదిక పంపామని ఆయన చెప్పారు.

రామనాథగోయంకాగ్రూపుకు సంబంధించిన సంస్థ పరిధిలో 12 కంపెనీలను రోలింగ్ జరిగింది. కలకత్తాలోని ఒకరకం ఏనికి సంబంధించి, ఆంధ్రప్రదేశ్ సంబంధించి అధ్యక్షులు హైకోర్టులోనున్నాయి. ఈ విషయమై కంపెనీలు వేసిన రిట్ పిటిషన్లను క్రింద కోర్టులో కొట్టివేశారు. దీనిపై కంపెనీలు హైకోర్టును వెళ్ళాయి.

ఈ కంపెనీపై ఇన్‌స్పెక్షన్ నివేదికలు వచ్చినట్లయితే ఆ సమాచారాన్ని పరిశీలించి అవసరాన్నిబట్టి విచారణ కమిషన్ నియామకాన్ని ఏర్పరిచేటట్లు జరుగుతుంది అని మంత్రి చెప్పారు.

పంచదారమిల్లుల అప్పగింతకు సిద్ధం

దక్షిణ భారత్ పంచదార మిల్లుల అసోసియేషన్ ప్రతినిధి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 18

వినిమయ దాడులకు సహేతుకమైన ధరకు పందదార పరపరా చేసేందుకు గాను అవసరమైతే పంచదార మిల్లులను రాష్ట్రానికి కానీ, కేంద్రానికిగానీ స్వాధీనం చేసేందుకు దక్షిణ రాష్ట్రాలలోని పంచదార మిల్లుల యజమానులు సిద్ధంగా వున్నారని దక్షిణ భారత పంచదార మిల్లుల అసోసియేషన్ ప్రతినిధి ఒకరు నే డిక్కడ పత్రికా సమావేశంలో తెలిపారు.

పంచదార లెవీ ధరలు అట్టిగిట్టుదాటుగా లేవని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం లెవీ ధరలను తగ్గించినందువల్ల మార్కెట్లో పంచదార ధర విపరీతంగా పెరిగిపోయిందని ఆ ప్రతినిధి చెప్పారు.

వచ్చే సంవత్సరం దాదాపు 39 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి అయ్యే అవకాశాలున్నాయని తెల్పారు.

బంగ్లాకు ఉగాండా గుర్తింపు

అమిన్ ప్రభుత్వ నిర్ణయం

కంపాలా, ఆగస్టు 18

బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి ఉగాండా ప్రభుత్వం నిర్ణయించిందని టాస్ నిన్న తెలిపింది.

అధ్యక్షుడు ఇదీ అమిన్ యీ విషయం ప్రకటించారు. బంగ్లా ప్రధాని షేఖ్ ముజిబ్ ప్రత్యేక దూతను కలుసుకున్న అనంతరం ఆయన యీ ప్రకటన చేశారు. ముజిబ్ సందేశాన్ని అధ్యక్ష అమిన్‌కు యిచ్చారు.

ఉద్యోగుల ధర్నా

(1 వ పేజీ తరువాయి)

నేడు 10.30 గంటలకు ధర్నా జరిపారు.

ప్రకాశంజిల్లా ఎన్. జి. ఓ. అసోసియేషన్, 4 వ తరగతి ఉద్యోగులఅసోసియేషన్‌లకు చెందిన 40 మంది ధర్నాలో పాల్గొన్నారు.

నేటి సాయంత్రం 5.30 గంటలకు వేయి మంది ఉద్యోగులు హాజరైన సమావేశంలో న్యాయవాది శ్రీ రరవది వెంకటేశ్వర్లు ప్రసంగించారు. జిల్లా ఎన్. జి. ఓ. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వి. వెంకటేశ్వర్లు ఉద్యోగుల డిమాండ్లను వివరించారు.

కార్యదర్శి శ్రీ వి. జయరావు వందన సమర్పణ చేశారు.

గుంటూరులో

గుంటూరు, ఆగస్టు 18

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులసంఘం పిలుపు నందుకొని తమ డిమాండ్ల సాధనకై గుంటూరుజిల్లా ఎన్. జి. ఓ. సంఘం, పట్టణ యూనిట్ అధ్యక్షుడు కంట్రోలర్ ముందు ప్రత్యేక శిబిరంలో నేడు ధర్నా ప్రారంభమైంది.

ఉదయం గం.10 లకు రాష్ట్రసంఘం అసోసియేట్ అధ్యక్షులు శ్రీ డి. వేలు గొండయ్య ధర్నాకు ప్రారంభోత్సవం జరుపుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించకపోతే తీవ్ర పరిణామాలు ఎదురౌతాయని హెచ్చరించారు.

నిన్న మధ్యాహ్నం విరామ సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాలముందు నినాదాలిస్తూ ప్రదర్శనలు జరిపారు, అనంతరం జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ జి. వి. రమణయ్య, పట్టణ అధ్యక్షులు శ్రీ కె. జకరయ్య. నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ నాయకులు శ్రీ కె. రాములు ఉద్యోగుల డిమాండ్లను వివరిస్తూ ప్రసంగించారు.

లోక్‌సభలో పన్నులచట్టం ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

పన్నుల ఎగవేతను, గుప్తధనాన్ని నిరోధించేందుకు, స్థిరాస్తిని అమ్మకపు పత్రాలలోని విలువను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు అవకాశం కల్పించే పన్నులచట్టం (సవరణ) బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది.

ఈ బిల్లు మేరకు 1961 ఆదాయపుపన్ను చట్టం, 1957 సంపద పన్ను చట్టం, 1958 బహుమతి పన్నుచట్టాలు సవరించబడతాయి. పై సవరణల వల్ల ఈ పన్నులు ఎగవేయడం కొంత కష్టమవుతుంది.

బినామీ ఆస్తి కలిగి ఉండడాన్ని బిల్లు నిరుత్సాహపరుస్తుంది. ఒక వ్యక్తి బినామీ ఆస్తి అతని ఆదాయపు పన్నులెక్కల్లో లేనిపక్షంలో కోర్టులో ఆ వ్యక్తి ఆస్తికోసం నవాలుచేసే హక్కును అరికడుతుంది.

ఉత్తర వియత్నాంపై 400 సార్లు విమానదాడులు

రెండు రోజులలో 9 విమానాలు కూల్చివేత

సైగాన్, ఆగస్టు 17

అమెరికా జెట్ విమానాలు నిన్న ఉత్తర వియత్నాంపై మొత్తం 400 సార్లు దాడులు జరిపాయి.

నాలుగు నెలల క్రితం ప్రారంభమయిన యీ బాంబు దాడులలో యింత పెద్ద ఎత్తున దాడులు జరపడం యిదే మొదలు.

అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ సలహాదారుడు హెన్రీకిసింగర్ దక్షిణ వియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వ అధ్యక్షుడు నూగూయెన్-వాన్-థియూతో సంభాషణలు ప్రారంభించే కొద్ది నిముషాలముందే విమానదాడుల విషయాన్ని అమెరికా పైనికశాఖ ప్రకటించింది.

హనోయి ప్రాంతంలో కూడ యీ దాడులు జరిగినట్లు ప్రకటనలో తెలిపారు.

నాలుగు విమానాలు కూల్చివేత

నిన్న దాడులలో పాల్గొన్న అమెరికా విమానాలలో నాల్గింటిని కూల్చివేసినట్లు ఉత్తర వియత్నాం నేడు ప్రకటించింది

రెండు విమానాలను హానోయిపద్ద, ఒక దానిని హైఫాంగ్‌వద్ద, మరో దానిని హాచే రాష్ట్రంలో కూల్చివేయడం జరిగింది.

దీనితో గత రెండు రోజులలో కూల్చివేసిన విమానాల సంఖ్య రొమ్మిదికి చేరింది.

కైరో సైనిక ప్రతినిధులతో గదాఫీ భేటీ

కైరో, ఆగస్టు 18

జనరల్ మహమ్మద్ సాదిక్ నాయకత్వాన వెళ్ళిన కైరో సైనిక ప్రతినిధి వర్గాన్ని లిబియా అధ్యక్షుడు మహమ్మద్ గదాఫీ నిన్న జెంఘాజీలో కలుసుకున్నారు.

నిన్నటినుండి 5 రోజులపాటు లిబియా సాయుధ దళాల సైనిక విన్యాసాలు జరుపుతాయని కైరో పత్రిక అల్-అహ్రాం జెంఘాజీ విలేకరి తెలిపారు.

బంగ్లాదేశ్‌కు సోవియట్ ట్రాక్టరు

ఢాకా, ఆగస్టు 18

బంగ్లాదేశ్‌కు 20 ట్రాక్టర్లు, 150 మైక్రో లర్లను సోవియట్ యూనియన్ పంపిణీ చేయనుంది.

ఈ మేరకు నిన్న ఇక్కడ టిస్కో ఎస్పోర్టు-బంగ్లాదేశ్ మెరమర్స్ కార్పొరేషన్‌ల మధ

కె.సి. కెనాల్ ఆయకట్టుకు నీరు సక్రమంగా సరఫరా చేయాలి

కమ్యూనిస్టు పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈశ్వరరెడ్డిచే ప్రధాన మంత్రికి మెమొరాండం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

రాయలసీమ జిల్లాలైన కర్నూలు, కడప జిల్లాలలోని కె. సి. కెనాల్ ఆయకట్టు రైతాంగం తమ మామూలు తగినంత నీరు సరఫరాకాక ఎన్నో దారుణాలకు గురవుతున్నారు. వారి పరిస్థితులు మరింత క్లిష్టరూపం దాల్చకుండా అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి ఒక లేఖలో విజ్ఞప్తి చేశారు.

ఆయన యింకా యీ క్రింది అంశాలు తెలియచేశారు:

రాయలసీమ శాశ్వత కరువుప్రాంతమని, కొన్ని ప్రాంతాలు ప్రతి సంవత్సరం, ప్రతి మూడు సంవత్సరాలకు యావత్తు రాయలసీమ అనావృష్టికి గురౌతుందని విషయం మీకు తెలిసినదే. అనావృష్టికి, క్షామానికి శాశ్వతంగా గురయ్యే యీ ప్రాంత ప్రజలకు యీ సంవత్సరం సంభవించిన వర్షాభావం, కరువు గతంలో కనీవినీ యెరుగనంత దుర్భరంగా వుంది. శాశ్వత కరువు ప్రాంతమైన రాయలసీమలో, కె. సి. కాలవ ఒక ఆశాజ్యోతివంటిది. ఈ కాలవ క్రింద కడప, కర్నూలు జిల్లాలలోని సుమారు 3 లక్షల ఎకరాల ప్రాంతానికి పారునట నీరు సరఫరా చేయబడుతుంది. లోగడ రూపొందించిన నిబంధనలు, రికార్డుల మేరకు తుంగభద్రనుండి 3000 క్యూసెక్కుల నీటిని నిత్య కాలవగుండా విడిచి పెట్టవలసివుంది. కాని పగటున 1500,2000 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడిచి పెట్టడమ జరుగుతోంది. 3000 క్యూసెక్కుల నీటిని ఎప్పుడూ విడిచి పెట్టనేలేదు. పర్యవసానంగా కాలవ చివరగల వందలకొలది కుటుంబాలు పండించే రైతాంగం ప్రత్యేకించి ఎన్నో దారుణాలకు గురౌతున్నారు. అనేకసార్లు యీ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వ అధికార్ల దృష్టికి రాయదారాలు వెళ్ళినప్పటికీ, యింతవరకు పరిష్కరించలేదు. ఈ సంవత్సరం యీ పరిస్థితి మరింత క్లిష్టరూపం ధరించింది. మామూలుగా జూన్ నెలనుండే సరఫరా చెయ్యవలసిన నీటిని, జూలై 15 వ తేదీ వరకు విడిచిపెట్టలేదు. అలా విడిచిపెట్టిన కొద్ది రోజులకే నీటి మట్టం దారుణంగా తగ్గిపోయింది. పర్యవసానంగా, కాలవ ఆయకట్టుక్రింద ఎక్కువ భాగంలో నాట్లు వెయ్యనైలేదు ఎత్తునవున్న స్టూయిస్ వద్ద, కాలవ చివరప్రాంతాలు భూములలోను అక్కడక్కడ పెంచడమే అసాధ్యమైపోయింది. ఎక్కడైనా ఎంతో కష్టింది, వికలీకరంగా అక్కడక్కడ లోనై నాట్లువేసినచోట్ల, కాలవ నీరు లేకపోవడం, వర్షాభావంవల్ల నాట్లు, అకుమడుకూడా ఎండిపోతున్నాయి. ఈ దుస్థితి ఫలితంగా రైతాంగంలో ఎంతో ఆందోళన, భయం వ్యాపించివున్నాయి.

కె. సి. కాలవకు నీరు పూర్తిగా విడిచిపెట్టాలి

గత సంవత్సరం నాగార్జునసాగర్ క్రింది ఆయకట్టులో యిదే పరిస్థితి ఎదురైనప్పుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సరాసరిగా రాష్ట్ర రీసుకున్నందువల్ల, మీరుకూడా సకాలంలో జోక్యం చేసుకోవడం ఫలితంగా మైసూరు ప్రభుత్వం తుంగభద్ర రిజర్వాయరు నుండి కావలసిన నీటిని విడిచిపెట్టింది. నీరు తిరిగి యిచ్చే ప్రాతిపదికపైనే కాము నీరు యిస్తున్నట్లు ఆ రోజునే మైసూరు ముఖ్యమంత్రి చెప్పారు. అప్పుడు విడిచిపెట్టిన నీటివిస్తార్లు, మైసూరుప్రభుత్వం, మామూలుగా కె. సి. కెనాల్‌కు విడిచి పెట్టవలసిన నీటినుండి యిప్పుడు కోత పెడుతున్నట్లు కనబడుతోంది. తుంగభద్ర రిజర్వాయరు మొత్తమయినట్టి. పూర్వకాలపు ప్రాజెక్టు కావడంవల్ల, మూతపడే కాలువ్రా. తర్వాత చేసుకున్న ఒప్పందాల ప్రకారమే తుంగభద్ర రిజర్వాయరునుండి కె. సి. కెనాలుకు పూర్తిగా నీరు విడిచి పెట్టవలసిందిగా అడిగే హక్కు మాకు వుంది.

శాశ్వత అనావృష్టి ప్రాంతాలైన కడప, కర్నూలు జిల్లాలు విచారకరమైన కరువు పరిస్థితులకు గురైవున్న పరిస్థితులో నాగార్జునసాగర్ ఆయకట్టుక్రింద భూములకు తుంగభద్ర నుండి నీరు తెచ్చుకున్న కారణంగా, యీ పరిస్థితిని ఉన్నత అధికార స్థాయిలో ముందుకుతెచ్చి పరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ మంత్రి, ముఖ్యమంత్రి పూనుకోకపోవడం అత్యంత విచారకరం. ఈ సమస్యలు అలావున్నప్పటికీ తుంగభద్ర ఎగువకాలవ రెండవదశ యింకా నిర్మాణంలో వున్నందున, ఆ కాలవకు విడిచి పెట్టవలసిన నీరు యింకా తుంగభద్ర రిజర్వాయరులోనే వుండిపోతోంది. అయినప్పటికి ఆంధ్రప్రభుత్వంకాని, తుంగభద్ర బోర్డుకాని, కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ కాని తుంగభద్ర ఎగువకాలవ రెండవదశపూర్తయేవరకుఅదనంనీటినికె. సి. కెనాలుకు విడిచిపెడుతూవచలసిందిగా మైసూరు ప్రభుత్వంపై ఎందుకు వత్తిడి చెయ్యరో దురూహ్యంగా వుంది.

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, తుంగభద్ర రిజర్వాయరు నుండి కె. సి. కాలువకు విరంతరాయంగా నీరు విడిచిపెట్టేందుకు, తుంగభద్ర రిజర్వాయరు నుండి కె. సి. కెనాల్‌కు తప్పనిసరిగా విడిచిపెట్టవలసిన 3000 క్యూసెక్కుల నీటిని భవిష్యత్తులో ఎవరూ తగ్గించరుకూడా వుండేట్లు మరు బోక్యంచేసుకుని వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. సకాలంలో గట్టి చర్యలతీసుకోవడం ద్వారా రైతాంగం పూర్తిగా నాశనం కాకుండా కొంతవరకైనా రక్షించవలసివుంది. అంతేకాక, భవిష్యత్తులో కె. సి. కెనాల్ క్రింద 3 లక్షల ఎకరాల వంటలకు హామీ లభిస్తుంది.

బంగ్లాదేశ్‌పై చైనా వైఖరి పట్ల స్వరణ్ సింగ్ విచారం

న్యూఢిల్లీ, ఆగస్టు 16

పీటోను పినియోగించడం ద్వారా బానాలోకి బంగ్లాదేశ్ ప్రవేశాన్ని నిలుపుదల చేయడానికి చైనా చేస్తున్న ప్రయత్నాల పట్ల విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేటి లోక్‌సభలో తన విచారాన్ని వ్యక్తం చేశారు.

చైనారో సంబంధాలను మామూలు స్థితికి తీసుకురావడం పై రెండు గంటలపాటు జరిగిన చర్చకు ఆయన పై విధంగా సమాధానమిచ్చారు. ఈ విషయం పై తర్వాత శ్రీ సదర్‌గుహ (సోషలిస్టుపార్టీ) కోరాడు.

శాంతి లేదా యుద్ధం సమస్యలపై మాత్రమే పీటో అతిరాలాన్ని వినియోగించడం జరిగింది. 7½ కోట్ల మంది ప్రజలను బానాస వెలువల ఉంచడానికి పీటో అతిరాలాన్ని వినియోగించడమనేది సంబంధాలను మామూలు స్థితికి తీసుకురావడానికి తోడ్పడదని ఆయన అన్నారు.

చైనా, దాని మధ్య సంబంధాలను మామూలుస్థితికి తీసుకొచ్చే అవకాశాలు పెరుగుతు చైనా చైతిరస్కారంగా లేదని ఆయన చెప్పారు.

చైనారో సంబంధాల పెరుగుదలకు భారత్ వాంఛను, సముముఖతను, సంసిద్ధతను అనేక సందర్భాలలో రాను, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వ్యక్తం చేయడం జరిగింది. అయినా ప్రయోజనం లేకపోయిందని ఆయన అన్నారు.

వినుకొండలో మంచి నీటి గొట్టపు బావికి ప్రారంభోత్సవం

వినుకొండ, ఆగస్టు 16

గుంటూరుజిల్లా వినుకొండలో మంచినీటి గొట్టపు బావికి రాష్ట్ర మంత్రి శ్రీమతి జయప్రద రూనెం 4 వ తేదీ ప్రారంభోత్సవం చేసింది.

సభకు పంచాయితీ సర్పంచ్ శ్రీ పఠాన్ దాదాఖాన్ అధ్యక్షతవహించారు. కొలాత కమ్యూనిస్టు నాయకులు శ్రీ పులుపుల శివయ్య రాయాకాలోని కరువు పరిస్థితి గురించి సాగర్ కాలువ పని త్వరితగతి త్వరితంగా పూర్తిచేయాలని కోరారు. గ్రామ గ్రామాన బోరుబావులు నెలకొల్పాలని కోరారు.

అనంతరం శ్రీ అనుముల వెంకటేశ్వర్లు (కాంగ్రెసు) టి.యస్ అర్ అంజనేయులు (అడ్వొకేట్) శ్రీ వి. శీతయ్య (కమ్యూనిస్టు పార్టీ) ప్రసంగించారు. నర్సరావుపేట రెవెన్యూ డివిజనల్ అధికారుకూడా ప్రసంగించారు.

ఆ తర్వాత మంత్రి శ్రీమతి జయప్రద ప్రసంగిస్తూ యుద్ధ ప్రాతిపదికమీద కరువు పనులు చేపట్టేలాగు కృషిచేస్తానని చెప్పారు.

తాళ్ళూరు సమితి బి. డి. ఓ. చే రు.26 వేలు స్వాహా

దర్శి, ఆగస్టు 17

ప్రకాశంజిల్లా తాళ్ళూరుసమితి బి.డి.ఓ. శ్రీ టి. సన్నిధానం రు. 26 వేలు స్వాహా చేసిన సంఘటన వెలుగువచ్చింది.

బి. డి. ఓ. శ్రీ సన్నిధానం రు 26 వేలకు చెక్కురాసి సీనియర్ అకౌంటెంటు పద్మనాభయ్యతు ద్వారా దర్శి బ్రాంచిలో డబ్బు డ్రా చేసుకొన్నట్లు తెలుస్తున్నది.

ఇటీవల బి. డి. ఓ శ్రీ సన్నిధానం సెలవు పెట్టగా ఆ కాలంలో డార్జీ రీసుకున్న శ్రీ ప్రభాకరావు లోగడ సమితి జనరల్ ఫండ్సు బిల్లులు తనిఖీ చేస్తున్న సందర్భంలో యీ విషయం బయట పడినట్లు తెలుస్తున్నది.

బి. డి. ఓ సెలవు పూర్తయి - తిరిగి డ్యూటీలో చేరిన తర్వాత తాను కాజేసిన రు. 26 వేలకు దొంగలెక్కలు సృష్టించుటకు శ్రీప్రకృషి చేస్తున్నట్లు తెలుస్తున్నది,

ఈ విషయమై సమితి ఏరియాలోని ప్రజలంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బి. డి. ఓ పై యింకా అనేక అరోపణలున్నాయి. వీటి అన్నింటిపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

(వి. వి.)

కుటుంబనియంత్రణ పథకాలకు అత్యధిక ప్రజల ఆమోదం

రాజ్యసభలో మంత్రులచెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 15

దేశంలో దాదాపు అన్ని రకాల ప్రజలు కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ఆమోదించారని నేడు రాజ్యసభలో ఆరోగ్య మంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్ తెలిపారు. కుటుంబ నియంత్రణ శాఖ స్టేట్‌మంత్రి శ్రీ యదోపాధ్యాయ కూడా పై అభిప్రాయాన్ని తెలిపారు.

దేశంలో వివిధ మతాల ప్రజలకు ఈ కుటుంబ నియంత్రణ పై ఉన్న భిన్నాభిప్రాయాలు, వివిధ సాంఘిక, సాంస్కృతిక లర్థిక విషయాలవల్ల ఏర్పడి ఉన్నాయితప్ప ఒక్క మత సంబంధమైనవి మాత్రమేకావని శ్రీ యదోపాధ్యాయ చెప్పారు.

ఇంకా ఎక్కువమంది ప్రజలను కుటుంబ నియంత్రణపట్ల సుముఖత కల్గించేందుకు సాంఘికంగా, ఆర్థికంగా చేపట్టిన వర్గాలలో పెద్దఎత్తున ప్రచారం జరిపేందుకు కృషిచేయాలని ప్రభుత్వంప్రతిపాదిస్తున్నట్లు శ్రీ దీక్షిత్ చెప్పారు.

జనసంఘ సభ్యుడు శ్రీ జయమహబీర్ మాట్లాడుతూ మిద్నపూర్ జిల్లాలోని ఒక కుటుంబ నియంత్రణ శిబిరంలో దాదాపు 90 శాతం మంది 'హిందూ' మహిళలేనని, ముస్లిమ్‌లు చాలా తక్కువని అన్నారు.

ఇదే ఉదాహరణను మొత్తం దేశానికి వర్తింపచేయడం దుర్మార్గమే కూడా కలుగుతుందని మంత్రి శ్రీదయోపాధ్యాయ అన్నారు. కేరళ, మహారాష్ట్ర వంటిచోట్ల మహమ్మదీయ మహిళలు పెద్ద సంఖ్యలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు పొందుతున్నారని ఆయన చెప్పారు.

1951 నుండి 71 వరకు హిందువుల జనాభా పెరుగుదలంటేలు ఇతర మతస్థుల కంటే కాస్త తక్కువగా వుందని ఆయన చెప్పాడు.

పట్టుకరేటు, మతాంతరణ. వంటలు తదితరాలు చూడకుండా మతాల వారీగా జనాభా అభివృద్ధి రేటును చెప్పడం సాధ్యం కాదని చెప్పారు.

విధవా వివాహంపై ఆంక్షలు, తదితరాలవలన హిందువుల పుట్టుకరేటు తక్కువ అయి వుండవచ్చన్నారు.

రాజ గ్రామంలో అగ్ని ప్రమాదం

కర్నూలు, ఆగస్టు 17

కృష్ణాజిల్లా దివి తాలూకా రాజ గ్రామంలో ఈ నెల 13 వ తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో నివసించుచున్న ఒక యింటికి నిప్పంటుకొన్నది. ఒక బాలికోపలు, ఇస్త్రీషాపు తగులబడి బిలియు నవి.

సుమారు ఏడెనిమిదిచేల రూపాయల ఆస్తి నష్టం వుంటుందని అంచనా వేయబడింది. దుండగులు ఎవరో యింటికి నిప్పు పెట్టారు.

ప్రారంభోత్సవసభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర మంత్రి శ్రీ నంసారెడ్డి, కూర్చున్నవారు ఇస్కాన్ కార్యదర్శి డాక్టర్ పద్మావతీశాస్త్రి, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి డా॥ రాజబహదూర్‌గౌడ్, ఇస్కాన్ అధ్యక్షుడు మనోహర్‌రావ్ సర్వేనా, హెచ్. ఎ యల్.లో సోవియట్ చీఫ్ అడ్వయిజర్ వెరేవ్

"ద్రూజ్‌బా" హెల్త్ సెంటర్ హైద్రాబాదులో ప్రారంభం

ఇస్కాన్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య సలహాలు ఏర్పాటు

హైద్రాబాదు, ఆగస్టు 17

భారత స్వాతంత్ర్య రజతోత్సవమూ, భారత-సోవియట్ మైత్రీ ఒప్పందంప్రథమ వార్షికోత్సవం ఒక్కనాడే కావడం చాలా హర్షదాయకమైన విషయం. ఇంద నగరంలోని ప్రజల వైద్య సౌకర్యార్థం ఇస్కాన్ ఆధ్వర్యాన ఒక హెల్త్ సెంటర్‌ను ప్రారంభించడం మరింత ముదావహం॥ అని హిందుస్థాన్ ఎరోనాటిక్స్ లిమిటెడ్‌లో సోవియట్ ఇంజనీరు సిదరేవ్ మాట్లాడుతూ అన్నారు.

నారాయణ గూడలోని న్యూ సైన్స్ కాలేజీలో ద్రుజ్‌బా ఆరోగ్య సలహా కేంద్రాన్ని ఈ నెల 12 న ప్రారంభిస్తూ సిదరేవ్ పై విధంగా అన్నారు.

ఈ21సంవత్సరాల్లోను భారతదేశం కాస్త్రీయ రంగంలోనూ, పారిశ్రామిక రంగంలోనూ సాధించిన విజయాలు గణనీయమైనవని సిదరేవ్ అన్నారు.

"ప్రజారోగ్యాభివృద్ధి కోసం పోటీపడే ఈఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం మాకు అత్యంత హర్షదాయకమైన విషయం. ఈ కేంద్రం అన్ని విధాలా అభివృద్ధి సాధించాలని ఆశిస్తూ, శుభాకాంక్ష లందజేస్తున్నాను." అని ఆయన అన్నారు.

కార్మికులు, విద్యార్థులు, స్పెషలిస్టుల సలహాలు పొందలేని విరుసేవలు ఈకేంద్రం వల్ల లభ్యమవుతారని ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన డా॥ వి.వి. సుబ్బారావు అన్నారు. శ్రీ సుబ్బారావు కాన్సర్ అస్పత్రి సూపరింటెండెంటుగా పని చేస్తున్నారు.

"స్పెషలిస్టుల సలహాలు లభ్యమయ్యేటు పంటి ఆరోగ్య కేంద్రాలు దేశంలో ఇది నాలుగవది. ఇక్కడ ఒక్క భారతీయ వైద్య నిపుణుల సలహాలే కాక, రష్యన్ వైద్య నిపుణుల సలహాలు కూడా లభ్యమౌతాయి. మిత్రదేశమైన సోవియట్ తన వైద్య విజ్ఞానాన్ని మన ప్రజా ప్రయోజనాలకు అందించడం చాలా ఆనందదాయకమైన విషయం అని శ్రీ సుబ్బా వు అన్నారు

అధిక సంఖ్యలో జనంవచ్చి, నిపుణుల వైద్యసహాయాన్నిపొందవలసిందిగా శ్రీసుబ్బారావు విజ్ఞప్తి చేశారు, కాలేజీలో ఈ ఆరోగ్య కేంద్రం పెట్టుకోవడానికి సౌకర్యాలు కలుగజేసిన కాలేజీ అధికారులకాయన కృతజ్ఞత తెలిపారు.

ఆగస్టు 9 నుండి15 వరకూ స్వాతంత్ర్య రజతోత్సవాలలో అనుసంధించి, భారతసోవియట్ మైత్రి ప్రథమ వార్షికోత్సవాలను ఇస్కాన్ జరుపుతున్నట్లు అంతకు ముందు మాట్లాడిన ఇస్కాన్ కార్యదర్శి డా. పద్మావతీ శాస్త్రి తెలియజేశారు.

రెండు దశాబ్దాల మనుగడను సాగించి ఇస్కాన్ విజయవంతంగా 21 వ సంవత్సరంలోకి ప్రవేశించిన విషయంకూడా ఆమె ఈ సందర్భంలోనే వెల్లడించారు.

"ద్రూజ్‌బా" అంటే రష్యన్‌లో 'స్నేహం' అని అర్థం అని డా॥ పద్మావతి ఆరోగ్య కేంద్రం పేరును వివరించారు.

ఇస్కాన్‌లో మెడికల్ కమిషన్‌కాకుండా ఇతర రంగాలకు సంబంధించిన కమిషన్లను త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

ద్రూజ్ బా హెల్త్ సెంటరును ప్రారంభిస్తున్న హెచ్. ఎ. యల్. లో చీఫ్ ఇంజనీరు సిదరోవ్

130 మంది హాజరు

అవు-పందిమాంసం విందులు

విజయవాడ, ఆగస్టు 15

శ్రీ గోరా ఏర్పాటు చేసిన "ఆవు - పంది మాంస విందు"కు దాదాపు 130 మంది హాజరయ్యారు.

అన్నం, రొట్టెలరోటెలు కొద్దిగా ఆవు, పంది మాంసాలను శ్రీమతి సరస్వతి గోరా ఒకే పాత్రలో కూర్చున్న హిందూ, ముస్లిం లకు వడ్డించారు. ఈ విందుకు కొంత మంది రీత్ర వ్యతిరేకత తెలిపినందున పెద్ద ఎత్తున పోలీసుబందోబస్తు ఏర్పాటు చేశారు. హిందూ మహాసభ, అర్యసమాజ్‌కు చెందిన అడుగుపిని యీ పందర్భంగా అరెస్టు చేశారు.

విందు ఆశయాలను గూర్చి శ్రీ లక్ష్మణం వివరించారు.

విందుకు అనుకూలంగా వున్నట్లు నటిస్తూ హాజరైన ఒక యువకుడు ప్లేట్‌లు విసరివేయబానికి ప్రయత్నించి "జైహింద్"అని నినాదమిచ్చాడు. పోలీసులు అతనిని బలవంతంగాలబ్రవేశం నుండి తొలగించారు.

వి. ఎల్. డబ్ల్యూ ల నిరాహారదీక్ష విరమణ

మంత్రి హామీ ఫలితం

హైద్రాబాద్, ఆగస్టు 17

సెక్రటేరియట్ ముందు శుక్రవారం నుండినిరాహారదీక్షసాగిస్తున్న ఎల్‌డబ్ల్యులు నేడు దీక్ష విరమించారు వారి డిమాండ్లను సానుభూతితో పరిశీలిస్తానని పంచాయతీరాజ్ మంత్రి శ్రీ హయగ్రీవాచారి హామీ ఇవ్వడంతో వారు నిరాహారదీక్ష విరమించారు.

శ్రీయుతులు వి. పి. రామారావు (ఎంఎల్. సి), పి. రామబ్రహ్మం, టి ఎల్, దాబూరావులు నాయకత్వాన వి. ఎల్. డబ్ల్యులు ప్రతినిధివర్గం మంత్రిని కలుసుకొనగానే, ఆయన నిరాహారదీక్ష సాగిస్తున్న ఉద్యోగుల వద్దకు వెళ్ళి తాను స్వయంగా పరిష్కరానికి కృషి చేస్తానని వారికి హామీ యిచ్చి నిరాహారదీక్ష విరమింపజేశారు. మంత్రి వారికి నారింజరసం యిచ్చారు.

వి.ఎల్.డబ్ల్యులను ప్రధానోద్యోగులుగా గుర్తించాలన్నది వారి ప్రధాన డిమాండు ప్రమోషన్ తదితర సౌకర్యాలు రద్దిగించాలనీ, టి. ఏలను రు. 10 నుండి 30 లకు పెంచాలనీ వారు డిమాండ్ చేస్తున్నారు.

బ్యాంకు, తదితర రుణాల వసూలు వాయిదా వేయాలి

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ తీర్మానం

ఏలూరు, ఆగస్టు 18

పశ్చిమ గోదావరిజిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి. బ్యాంకుల, తదితరరుణాల వసూళ్ళుఅన్ని వాయిదా వేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ ఏకగ్రీవంగా తీర్మానించింది.

దిగ్యుండరలు విపరీతంగా పెరిగిపోయిన దృష్ట్యా, ప్రతి గ్రామంలోను చౌకడిపోలు పెట్టాలనీ, విద్యుచ్ఛక్తి యూనిట్ రేటు 12 పైసల నుండి 16 పైసలకు పెంచుతూ ప్రభుత్వం చేసిన విర్ణయాన్ని ఆగస్టు 1 వ తేదీ నుండి ఉపసంహరించుకోవాలని కోరుతూ శాసనసభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ ప్రతిపాదించిన పరవణతో సహా పై తీర్మానం ఆమోదింపబడింది.

శ్రీ కొమ్మిరెడ్డి సూర్యనారాయణ,ఎం.పి., పై తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ నెల 9 వ తేదీన ఏలూరులో జరిగిన జిల్లా పరిషత్ సమావేశానికి పరిషత్తు చైర్మన్ శ్రీ అల్లూరి దాసిరెడ్డి అధ్యక్షత వహించారు.

తీర్మానంలో యింకా యిలా తెలిపారు: ఏలూరు, నూజివీడుల్లో, పోలవరం నాలూరాలలో కాలవ ప్రక్క గ్రామాలలో వున్న చేతికి జరిగింది. ఇటీవల మరణించిన నీటి సరఫరా సక్రమంగా లేనందున సస్యం పూర్తిగా దెబ్బతినే పరిస్థితి ఎర్పడింది. కొవ్వూరి, పోలవరప్రాంతం, పోలవరం వగైరా గ్రామాల్లో ఏరు లేక యింతవరకు వందల ఎకరాల భూమిలో నాట్లు పడలేదు. దెల్ల ప్రాంతాల్లో యిలా వుండగా ఇక పెద్ద ప్రాంతాలు పరిస్థితి చెప్పనవరం లేదు.

వంకా సత్యనారాయణ తన సవరణను వివరిస్తూ ప్రసంగించారు.

తర్వాత శ్రీయుతులు నారాయణస్వామి, ఎం. ఎల్. సి., జనార్దనరావు, ఎం.ఎల్.సి. రం వి అంజనేయులు, ఎం. ఎల్. ఎ. కె. శ్రీనివాసరావు (సమితి అధ్యక్షులు), సాంబెంకట్రావు, ఎం. ఎల్. ఎ; డి వెంకన్న, ఎం.ఎల్.ఎ; కణితి రాములు, ఎం. ఎల్. ఎ, సవరణను బలపరుస్తూ ప్రసంగించారు.

చింతలపూడి సమితి అధ్యక్షులు శ్రీ ఎం. సత్యనారాయణ తమ తాలూకాలోని కరువు పరిస్థితులను వివరించారు.

చర్చల అనంతరం, జిల్లాలో ప్రస్తుతం 400 చౌకడిపోలు నెరవనున్నట్లు, ప్రజలకు 600 చౌకడిపోలు నెరవడానికి పథకం పనినట్లు జిల్లా కలెక్టరు తెలియజేశారు.

మొగల్తూరు సమితిలో

పశ్చిమ గోదావరిజిల్లా మొగల్తూరు సమితిలోని గ్రామాలకు కాలవ నీరు అందనందున, వర్షాభావం వల్ల చేలు ఎండి నీటిలువాటి పోయినాయి. రామన్నపాలెం, శేరేపాలెం, చెముటలేని, పుట్టుగుళ్ళ, కొంచేరు, కాజ, కరంగపూడి, పై. వి. లంక, గొంది, పేతపాడు, లక్ష్మణేశ్వరం, మొగల్తూరు, ముత్యాలపల్లి, రాపర్తున్నం, లిదితపూడి, మచ్చిపురి గ్రామాలలో దాలా భాగం నాట్లు పడలేదు. ఆహార ధాన్యాల దరలు తీవ్రంగా పెరిగిపోయాయి.

ఈ నెల 7వ తేదీన జరిగిన మొగల్తూరు సమితి సమావేశంలో, సభ్యులు కరువు పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు.

నీరు సరఫరాను జిల్లాకలెక్టరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామంలోను చౌకడిపోలు నెరవాలనీ కోరుతూ తీర్మానించారు.

జనసంఘ్ మూకలచే ఔట్ పోస్టులు, పోలీస్‌వ్యాన్ల దగ్ధం

లక్నో, ఆగస్టు 16

నీమ్లా ఒప్పందాన్ని నిరసిస్తున్న జనసంఘ్ కార్యకర్తలు నేడక్కడ రెండు పోలీస్ ఔట్ పోస్టులను, మూడు పోలీస్ వ్యాన్‌లను దగ్ధం చేశారు

ప్రమత్తులు రాళ్ళు విసరడంవల్ల 15 మంది పోలీసులు గాయపడ్డారు.

గతరాత్రి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జరుపుకున్న ఉత్సవాన్ని భగ్నం చేయడానికి లా. యస్. యస్. వారు ప్రయత్నించి విఫలమయ్యారు. దాని పర్యవసానంగానే నేటి విధ్వంసం జరిగింది. లఖింపూర్ పోలీస్ సూపరింటెండెంట్ పై వివరాలు తెలిపారు. గతరాత్రి ఘటనలో ఉన్న 1000 మంది విద్యార్థులు మళ్ళీ నేటి ఉదయం సూపరింటెండెంట్ ఇంటికెదురుగా వచ్చి నినాదాలిస్తూ రచ్చచేయడం ప్రారంభించారు.

టిన్ ఇంజనీరు వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామంలోను చౌకడిపోలు నెరవాలనీ కోరుతూ తీర్మానించారు.

చింతలపూడి తాలూకాలో

పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి తాలూకాలో తీవ్ర వర్షాభావంవల్ల ప్రజానీకం దినపత్రికలలో కాంక్షలు చేస్తున్నారు.

అందుచేత తాలూకాలోని అన్ని ఏడాయే గ్రామాలలోను కరువు నమూన ప్రకటించి, చౌకడిపోలు తెరచి, ప్రజానీకానికి వెంటనే అన్ని రకాల దినాలు పంపిణీ చేయవలసిందిగా, శాసనసభ్యులు శ్రీ టి. కోటేశ్వరరావు జిల్లా కలెక్టరును ఇటీవల సమ్మిలించిన మెమోరాండంలో విజ్ఞప్తి చేశారు.

రేడియో

ఆదివారం ఆగస్టు 20

శక 1894 క్రోధన 23

విజయవాడ

367.1 మీ. (840 కిలో సై.)

ఉదయం: 5.30 వందేమాతరం, భక్తి గీతం, ప్రసార వివరాలు; 6.02 అం. వా; 6.04 భక్తిరంజని; 6.40 సూక్తి ముక్తావళి; 6.45 వాద్యగోష్ఠి; 6.55 పాడి - ఏంటి; 7.02 అం. వా; 7.04 కార్యక్రమ విశేషాలు; 7.05 తె. వా; 7.15 సంగీత రక్షణ - సీనియర్లకు; 7.30 అమరవాణి; 7.45 హిందీ పాఠం; 8.00 హిం. వా; 8.10 అం. వా; 8.20 దాస్యరేణు; 9.00 హిం. వా; 9.02 అం. వా; 9.04 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 చిత్ర తరంగిణి; 12.30 తె. వా; 12.40 కార్మికుల కార్యక్రమం; 1.10 పసిడి పందిరి; 1.20 చిత్ర తరంగిణి; 1.30 రంగవల్లి; 1.59 వాతావరణసూచన; 2.00 అం. వా; 2.10 వీణ; 3.05 నాటిక - హై. రిలె; 4.05 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 హై. వలె; 5.55 సుఖ సంతోషం; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా; 6.15 భజనావళి; 6.25 వ్యవసాయదాయలు; 6.30 భజనావళి; 6.55 కబుర్లు; 7.02 అం. వా; 7.04 కార్యక్రమ విశేషాలు; 7.05 తె. వా; 7.15 పంట సీమలు; 7.45 యువ భారతి; 8.00 ఆంగ్ల ప్రసంగం; 8.15 పిల్లల సంగీతము; 8.30 సరసవినోదిని - సమస్యా పూరణం; 8.45 హిం. వా; 9.00 అం. వా; 9.15 స్పాట్ లైట్; 9.30 జానపద గేయాలు; 9.45 రాగం, తానం, పల్లవి; 10.30 సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం: 6.00 వందేమాతరం; 6.02 అం. వా; 6.04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 సూక్తి ముక్తావళి; 6.45 వాద్యగోష్ఠి; 6.55 పాడి - ఏంటి; 7.02 అం. వా; 7.04 కార్యక్రమ వివరణ; 7.05 తె వా, 7.15 సంగీతరక్షణ; 7.30 అమరవాణి; 7.45 చిత్రసీమ; 8.00 హిం వా; 8.10 అం. వా; 8.20 స్తుతిమాల; 8.30 సుకర్ల శివాలు; 9.30 నగరవాణి; 9.45 గిలిగింతలు; 9.50 లలిత సంగీతం; 10.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 తె. వా; 12.40 కార్మికుల కార్యక్రమం; 1.10 చిత్రసీమ; 1.30 రంగవల్లి; 1.59 వాతావరణసూచన; 2.00 అం. వా; 2.10 బాలవినోదం; 3.02 అం. వా; 3.04 విరామ సంగీతం; 3.05 పొగడేవు-నాటిక; 4.05 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 ప్రవర రామస్వామి; 5.55 సుఖసంతోషం; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా; 6.15 ఉ. వా; 6.25 ప్రసార విశేషాలు; 6.30 రామసీమలు; 6.55 నేద్య సమాచారం; 7.00 అనగ - అనగ కథానిక; 7.05 తె. వా; 7.30 మిడి కోడిన పాటలు; 8.00 మాటకు మాట - ప్రసంగం, 8.10 ఈ మానవపాలు; 8.15 చిత్రసీమ; 8.30 సమస్యాపూరణం; 8.45 లలిత సంగీతం; 9.45 హిం వా; 9.00 అం. వా; 9.15 లయవిన్యాసం; 9.30 జానపద గేయాలు; 9.45 రాగం-తానం-పల్లవి; 10.30 సమాప్తి.

హైద్రాబాద

విశాలాంధ్ర

1972 ఆగస్టు 19 శనివారం

కరువు కాటకాలు; ఆకలి చావులు

రోజు రోజుకీ కరువు పరిస్థితి విషమిస్తున్నది. కొంపా గోడూ వదలి పేదజనం వలసలు పోతున్నారు. మంచినీటి సౌకర్యం లేక జనం తల్లడిల్లి పోతున్నారు. తిండిగింజలు లేక కాటకటలాడుతున్నారు.

చివరకు ఆకలి చావులుకూడ సంభవిస్తున్నాయి.

ఇవి ఆకలి చావులుకావు; స్వయలాంటి వ్యాధుల వల్ల సంభవించిన విషాద ఘటనలని మంత్రులు చెప్పవచ్చుగాక.

కాని రాష్ట్రంలో నేడున్న పరిస్థితి ఏమిటి? కొన్ని ప్రాంతాలలో కిలో బియ్యం ధర రూ. 2-50 పలుకుతూంది. కిలో నక్కెర రూ. 4 పెట్టినా దొరకటం దుర్లభంగా ఉంది. బిందెడు మంచినీళ్ళ కోసం సైళ్ళ యారం కాళ్ళద్దుకుంటూ పోవలసి వస్తున్నది.

2వేల గ్రామాలకు 5 వేల గ్రామాలలో మాత్రమే నౌకడిపోలు ఉన్నాయి. గ్రామాలలో నౌక డిపోలు తెరచే ప్రతిపాదనను ప్రభుత్వం ఇప్పటికీ ఆలోచిస్తున్నదని ముఖ్యమంత్రి శాసనసభలో చెప్పటంచూస్తే అది ఆచరణకు వచ్చేనాటికి ఎంత కాలం పడుతుందో అనూహ్యంగా ఉంది. యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టుతానని వాగ్దానం చేస్తున్న ముఖ్య మంత్రి కనీసం తీసుకోవలసిన చర్యలపై ఎట్టి కాలయాపన జరిగినా పరిస్థితి విషమించుతుంది. కమ్యూనిస్టు నాయకులు శ్రీకృష్ణ చెప్పినట్లు ఆకలికి ఆగ్రహానికి ఎక్కువ దూరం ఉండదు.

మూడు సంవత్సరాల క్రితం దుర్భిక్ష పరిస్థితి ఏర్పడి నప్పుడు ప్రభుత్వం రిగ్గులను దిగుమతి చేసుకుంది. నేడు రాష్ట్రంలో ఉన్న 60 రిగ్గులలో ఎన్ని సక్రమంగా పని చేస్తున్నాయి? ఇప్పటి వరకు ఎన్ని బావులను ప్రభుత్వం త్రవ్వించింది? గత మూడు సంవత్సరాలుగా అనావృష్టి స్థితిని మన రాష్ట్రం ఎదుర్కొంటూంటే ఉన్న రిగ్గులను కూడ సక్రమంగా వినియోగించుకుని మంచినీటి కొరతను తీర్చలేక పోవటానికి కారణం ఏమిటి?

రాయలసీమ, తెలంగాణా జిల్లాలలో, డెల్టా జిల్లాలోని మెట్ట తాలూకాలలో నేడేర్పడిన భయానక గ్రామ పరిస్థితికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహాయం రెండున్నర కోట్ల రూపాయలు ఏ మూలకూ సరిపోదు. రాష్ట్ర ప్రభుత్వం రు. 10 కోట్లు మంజూరు చేయవలసిందిగా అభ్యర్థించింది. కేంద్ర ప్రపంచుల బృందం వచ్చి పరిశీలన జరిపి అంచనా వేసి నివేదిక సమర్పించే వరకు కరువు రక్కసికి బలి అవుతున్న దీన జనుల గతి ఏమిటి?

భూమిశిస్తు బకాయిలు వ్యవసాయ రుణాల వసూలు వాయిదా వేయటం, విద్యుచ్ఛక్తి రేట్లను పెంచవలెనన్న ప్రతిపాదనను ప్రస్తుతానికి వాయిదావేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కొంతలో కొంత మేలు. కాని రెండు నెలలలో విద్యుచ్ఛక్తి రేట్లు పెంచే ప్రతిపాదనను పునః పరిశీలిస్తానని ముఖ్య మంత్రి చెప్పటం విడ్డూరంగా ఉంది. రెండు నెలలలో రైతు చేతికి పంట ఎలా వస్తుంది? బ్లాకుమార్కెటులో ఎరువులకు చెల్లించిన మొత్తానికిగాని, లేక ఇతర వినిమయ వస్తువుల కోసం గోలుసుగాని ఉన్న వస్తువులను, ఆస్తులను కుదువపెట్టి దుర్భర జీవితాన్ని గడుపుతున్న రైతులు రెండు నెలలలోనే పెంచిన విద్యుచ్ఛక్తి రేట్లను చెల్లించలేరు. కనీసం సంవత్సరం వరకైనా ఈ పెంచిన రేట్లను వాయిదా వెయ్యాలి.

యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు అమలు పరచేందుకు ప్రజాతంత్రవాదులంతా సమైక్యంగా నిలబడి కృషి చేయటం నేటి లక్షణ కర్తవ్యం.

మృతిచెంది 7 ఏళ్ళుదాటినా నష్టపరిహారం యివ్వని స్థితి

బీహారులో బొగ్గుగని కార్మిక కుటుంబాలకు

న్యూఢిల్లీ, ఆగస్టు 27

1965 లో బీహారులోని ధన్‌బాద్ బొగ్గుగనులు ప్రమాదంలో మరణించిన 268 మంది కార్మికుల కుటుంబాలకు ఇప్పటికీ నష్టపరిహారం చెల్లించలేదని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎస్. ఎమ్. బనర్జీ నేడు లోక్‌సభలో విమర్శించారు.

ప్రమాదం జరిగిన బొగ్గుగనులు రామదార్ రాజాకు చెందినవి. కాబట్టి కార్మికుల కుటుంబాలకు ఇప్పటికీ నష్టపరిహారాలు చెల్లలేదని ఆయన విమర్శించారు.

ఈ విషయమై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు సంప్రదింపులు జరుపుతున్నదా? అని ఆయన కార్మిక మంత్రిని ప్రశ్నించారు.

ఏ "వలుకుబడి" వారణంగా కార్మికుల కుటుంబాలకు ఇంకా నష్టపరిహారం చెల్లించలేదో తమకు తెలియదని కార్మికమంత్రి శ్రీ భాదిల్కార్ సమాధానమిచ్చారు.

ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రధాని సహాయకనిధి నుంచి కొంత మేరకు అడ్వాన్సులు ఇవ్వడం జరిగిందని మరొకరి ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలిపారు.

నష్టపరిహారానికి సంబంధించిన కేసులపై హైకోర్టు తీర్పు ఇవ్వలేదని, ప్రస్తుతం అపీలులు లేవుకోర్టు పరిశీలనలో ఉన్నాయని శ్రీ భాదిల్కార్ తెలిపారు.

వరంగల్ తా॥లో కలరా సోకి 5 మంది మృతి

వరంగల్, ఆగస్టు 15

కలరా తగిలి వరంగల్ తాలూకాలో 5 మంది మరణించారు. చనిపోయిన వారిలో ముగ్గురు పర్వతగిరి గ్రామానికి చెందిన వారని, మిగిలినవారు, నారాయణపురంలోని లంబాడీ తండాకు చెందినవారని తెలుస్తోంది. కలరా తగిలిన వారికి పర్వతగిరి ఆస్పత్రిలో చికిత్స చేస్తున్నారు.

ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి కలరా త్వరితగతిగా వ్యాపిస్తోందేమోనన్న భయం ఈ చుట్టు ప్రక్కల గ్రామాలలో వినిపిస్తోంది. అవసరమైతే నివారణ చర్యలు సాధ్యమైనంత త్వరగా తీసుకోవాలని అధికారులను ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

పశ్చిమగోదావరిజిల్లా వార్తలు

ధరలు పెరుగుదల: పనులు, పైసలులేక పేదప్రజల అగచాట్లు

ఏలూరు, ఆగస్టు 16

పశ్చిమగోదావరిజిల్లాలో కొంత రేవు ప్రాంతం. కొంత మెట్టప్రాంతమైనప్పటికీ అహార వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా నిత్యం చదల కిలో రు. 1-30 వాడిపోలు సాధారణ ప్రజానీకం కడుపు లాడిపోతున్నారు. పైగా పనులు లేక పైసలు చేతల్లోలేక నానాఅగచాట్లు పడుతున్నారు.

కమ్యూనిస్టుపార్టీ కాలు, ప్రజాసంఘాలు వివిధ ప్రాంతాలలో ఆయా స్థాయిల్లో వున్న ప్రభుత్వోద్యోగులను కలుసుకుని ఆహార వస్తువుల ధరలను అదుపు చేయమని విజ్ఞప్తి చేస్తున్నారు.

జిల్లా కలెక్టరు రైసుమిల్లర్లలో సంప్రదించి ప్రస్తుతానికి బియ్యం వాళ్ళను అదుపులో పెట్టగలరని కోరారు. 'చిల్లర తెచ్చుకోవచ్చింది' అంటూ ప్రతిచోటా నోటీసు బోర్డు ఎదురుగా వున్నవి. చిల్లర డబ్బులు సమయానికి లేక రైలు-బస్సు ప్రయాణాలు కూడ జాగ్రత్తగా వాయిదాలు వేసుకున్న సందర్భాలు కానవస్తున్నవి.

పశ్చిమ గోదావరిజిల్లా వర్తక సంఘాల సమాఖ్య, ఏలూరు, పాలకొల్లు వర్తక సంఘం, తణికల సంఘాలు తమ చిల్లర డబ్బుల దారను రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి బ్రాంచి. ఇంతవరకూ ఎప్పటి పుల కూడా లేదు సలుకనూ లేదు.

ఏలూరుప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి ప్రకటన

భారతదేశ స్వతంత్ర రజతోత్సవాలసందర్భంగా ఉద్యోగులకు ఒక నెల జీతంబోనస్ గా యివ్వనున్నట్లు ప్రకటించిన ప్రభుత్వాన్ని హర్షిస్తూ ఏలూరు పట్టణ ప్రాథమికోపాధ్యాయుల ఫెడరేషన్ (రిజి.) కార్యదర్శి శ్రీ కొలచిన రామ్ ఒక ప్రకటన చేశారు.

ఈ బోనస్ చెల్లింపు విషయంలో రాష్ట్రంలోని అన్ని ఎయిడెడ్ సమితి, జిల్లా ఎరిషన్, మున్సిపాల్టీలలో పనిచేయు టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందికి అన్యాయించునట్లు ఉత్తర్వు లివ్వవలసిందిగాను, ఆర్థిక యిబ్బందులలోవున్న, మున్సిపాల్టీలకు బోనస్ చెల్లింపునకై అదనపు గ్రాంటు వెంటనే ఇవ్వవలసిందిగా ఆయన కోరారు.

స్వాతంత్ర్య రజతోత్సవాలకైనా జీతాలు అందని ఉపాధ్యాయులు

ఏలూరు మున్సిపాలిటీలో డబ్బులేనందున నేటివరకు ఉపాధ్యాయులకు జూలై నెల జీతాలు యివ్వలేదు జీతాలు లేకుండానే స్వాతంత్ర్య రజతోత్సవాలను ఘనంగా జరుపవలసిందని మున్సిపల్ అధికారులు ఉపాధ్యాయులకు ఆదేశిస్తున్నారు. అంటే గాక ఆంధ్రకేసరి ప్రకాశంగారి శతజయంత్యుత్సవాలను జరుపాలని పాఠశాల విద్యార్థులకు పోటీలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ ఆదేశించారు.

అనారోగ్య కారణంగా ఉపాధ్యాయులు సెలవు పెట్టిన ఎడల ఆ సెలవు కాలం జీతం అరియర్సుగా క్రింద చేయాల్సి వస్తున్నది. ఆ విధమైన అరియర్సు బిల్లులు చాలా వున్నాయి. గత సమ్మె తరువాత జూన్‌లో పెంచిన కరువు భత్యం అరియర్సు, గత అక్టోబర్ నుండి పెంచిన కరువుభత్యం అరియర్సు నేటివరకుచెల్లించలేదు సెలవులు, కరువుభత్యం అరియర్సు బాకీలు యిరవై ఐదు వేల రూపాయలు మున్సిపల్‌సిబ్బందికి చెల్లించవలసివుంది.

సిబ్బంది చెల్లిస్తున్న ప్రావిడెంట్ ఫండు పొదుపుడబ్బులు అకౌంట్లులేవు. గత మూడేండుగా వాటిని తయారుచేసి యిస్తామని చెప్పుతూ నేటివరకు అకౌంటు స్లిప్పులు యివ్వకుండా వాయిదా వేస్తూ వస్తున్నారు. వీరాహారి ఉపకార్యాలయానికి పి. ఎఫ్. అన్న దరఖాస్తులను పంపుచేయడంలో అత్యంత నిర్లక్ష్యం చూపుతున్నట్లు తెలుస్తున్నది. మునిసిపల్ సిబ్బందికి పదునాలుగు అర్జీలు పెట్టినప్పటికీ ఇప్పటివరకు ఎవ్వరూ పట్టించుకోలేదు. ఇప్పటికీ ఆ అర్జీలు పెండింగులోనే వున్నవి. మున్సిపల్ సిబ్బంది పడుచున్న అర్థిక యిబ్బంది వర్ణనాతీతం.

మున్సిపల్ కమీషనర్ పట్టకు రాయబారం

ఏలూరు మున్సిపల్ కమీషనర్‌పట్టకు పట్టణ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ పక్షాన ఈ నెల 9వతేదీన రాయబారం పెట్టి 10అంశాలతో కూడిన మెమొరాండం సమర్పించారు.

రిటైరయిన చనిపోయినవారి భార్యలను వెంటనే భర్తీచేయాలని ప్రావిడెంటు ఫండ్ డబ్బులు మంజూరైనవారికి పూర్తి మొత్తాలను వెంటనే యివ్వాలని, ప్రభుత్వం యిటీవల పెంచిన అదనపు డి. ఏ. బకాయి అను వెంటనే చెల్లించాలని, నెల నెల పేమింగ్స్ రికవరీ మొత్తాలను వెంటనే కార్పొరేషన్ అకౌంట్లలో జమ చేయాలని, టీనర్సుడు డ్రాంటులనుండి అప్పులు మంజూరయ్యేందుకు వెంటనే తగిన చర్య తీసుకోవాలని కోరారు.

డ్రాంటులనుండి అప్పులు మంజూరయ్యేందుకు వెంటనే తగిన చర్య తీసుకోగలనని కమిషనర్ హామీ యిచ్చారు. మిగిలిన అంశాలపై వెంటనే చర్య తీసుకోవలసిందిగా అధికారులకు ఆదేశించారు. ఇప్పటికే కొన్ని సమస్యలు పరిష్కరించబడినవని తెలియజేస్తామన్నారు.

రాయబారం వెళ్ళినవారిలో ప్రదేశ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ మిషన్, పట్టణ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ కొత్త పున్నయ్య వున్నారు.

టీచర్లు లేకుండా నడుస్తున్న మున్సిపల్ పాఠశాలలు

ప్రభుత్వ ఉత్తర్వు యున్నప్పటికీ, రిటైర్ అయిన, చనిపోయిన టీచర్ల స్థానాలను భర్తీ చేయకపోవుటవల్ల ఏలూరు మున్సిపల్ పాఠశాలల పరిస్థితి దుర్భరంగా తయారైంది.

అన్ని రకాల పాఠశాలలో సుమారు 40 మందికి పైగా టీచర్లను నియమించాల్సి వుంది.

ఇందుకుగాను అపాయింట్‌మెంటు కమిటీచే 54 మంది టీచర్లతో ఒక పానల్ కూడా తయారు కాబడి అందులో 22 మంది సర్వీసుమాత్రంరెగ్యులరైజ్ చేయబడినవారి పేరిని నియమకాలు హుకుం యివ్వడికి రెండు నెలలు కావస్తున్నా జరుపబడలేదు.

విద్యాధికారులనుండి టీచర్ల నియామకాల నిమిత్తం అప్రూవల్ అర్డర్లు యిస్తామని, భాళీ వివరాలు తెలుపమని మున్సిపల్ అధికారులను అడిగి దాదాపు నెలరోజులు కావస్తున్నా పాఠశాలలు తెరచి 45రోజులకుపైబడినా నిజమైన వివరాలు తెలిసే స్థితిలో మున్సిపల్ అధికారులులేక పోవటం తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నది.

ఎలిమెంటరీ, సెకండరీ స్కూళ్లలో ముగ్గురు గురుపాత్రులు, వారిపై ఆజమాయిషీ చేస్తూ మున్సిపల్ స్కూళ్ళ సూపర్‌వైజరు వుండి కూడా సరైన సమాదారం అధికారులకు యివ్వకుండా పాఠశాల నిర్వహణలో లోపం అరుదుకాలు కలిగిస్తున్నారు.

కనుక వెంటనే భాళీలను భర్తీచేయుటకు విద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవలసిందిగా ప్రదేశ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ డి. మిషన్ ఒక ప్రకటనలో కోరారు.

ఒక యువతితోపాటు ఆమెను రక్షించబోయిన యువకుని మృతి

పశ్చిమ గోదావరిజిల్లా భీమవరంలో రంగం 4వ తేదీ మధ్యాహ్నం రైల్వేవంతెన పైనుండి మురుగుకాల్వలో దూకిన ఒక యువతిని రక్షించటానికి సమీపంలోవున్న ఒక యువకుడు కూడా దూకి యిద్దరు మరణించారు.

పాంకోరేడుకు చెందిన ఆ యువతి కిరాణా తన రెండేళ్ళ బాలుని పదిని అత్యహత్య చేసుకున్నట్లు తెలుస్తున్నది. ఆమె వయస్సు 23 సంవత్సరాలు.

రక్షించబోయి తానుకూడా దుర్మరణం చెందిన యువకునిది. ఉండి గ్రామమని తెలుస్తున్నది. అతని వయస్సు 30 సంవత్సరాలుంటుంది.

భీమవరంలో చిల్లర నాణాల కొరత

భీమవరం పట్టణంలో చిల్లర నాణాల కొరత ఎక్కువై పోయింది కాసీ జోడీలు దగ్గర ఇతరవ్యాపారసంస్థల దగ్గర "చిల్లర లేదు చిల్లర తెచ్చుకొనవలెను" అన్ బోర్డులు కనిపిస్తున్నాయి. అర్థరూపాయి నోటు కొన్నానంటే చిల్లరలేదు. అని చెప్పుతున్నారు. పట్టణ ప్రజలు చిల్లర కొరకక చాలా ఇబ్బందులు గురికావలసి వస్తున్నది. కావున ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని చిల్లర కొరతను నివారించవలసినదిగా పట్టణ ప్రజలు కోరుచున్నారు.

దోమల బెడద

భీమవరంలో దోమల బాధ చాలా ఎక్కువగా వుంది. మురుగుకాల్వల్లో విపరీతంగా నీరు నిల్వ వుండటం వలన దోమలు మరీ విపరీతంగా పెరిగిపోయాయి. మురికి నీటిలో దోమల నిర్మూలనకు మున్సిపల్ కానిబడివారు ప్రజారోగ్యానికి భంగం కలిగించే దోమలను నిర్మూలించటం కోసం మురుగు గుంటలను నిర్మూలించి ప్రజారోగ్యం కాపాడవలసినదిగా పట్టణ ప్రజలు కోరుచున్నారు.

"అమోనియా బ్లాక్ మార్కెట్టు"

భీమవరంలో దాహంగా అమోనియా బ్లాక్‌మార్కెటు సాగుతున్నది 50 కేజీలబస్తా 30 రూపాయలు వుండే 42 రూపాయలకు అమ్ముతున్నారు. నూరు కేజీల బస్తా 65 రూపాయలకు బిల్లులియిస్తూ 87. రూపాయలు రీసుకుంటున్నారు. బహిరంగంగానే బ్లాక్‌మార్కెటు సాగిస్తున్నారు. ఏలూరు డిపో నుండి భీమవరం కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్‌కువచ్చు అమోనియా 55-45-35 కేజీలలో వస్తున్నా హెచ్చుతగ్గులలో నిమిత్తం లేకుండా ప్రతిబస్తా 30 రూపాయలు అమ్ముతున్నారు. పెద్ద దుస్థాయి కలిగి 55, 45 కేజీల బస్తాలు లభిస్తున్నాయి. పేదవారికి 35 కేజీల బస్తాలు మాత్రమే లభిస్తున్నారు. మార్కెటింగ్ ఫెడరేషను వైపులు అధికారి దగ్గరవుండి అమ్మిస్తున్నారు. గత నెలలో వ్యవసాయ రాజా మాత్యులు శ్రీ కాకాని వెంకటరత్నం ఉండికి పాలకుల కేంద్రం ప్రారంభిస్తూ, ఎరువులు ఎవరయినా బ్లాక్‌మార్కెట్ చేసినట్లయితే వారిపై కఠినంగా చర్యతీసుకుంటామని చెప్పారు. ఇప్పుడు ఏమంటారు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ హెచ్చు తగ్గు ధరలకు వంటిచేద్వారా ఎరువులు సప్లయి చేయాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

భూపోరాటం కేసు కొట్టివేత

గత సంవత్సరం జరిగిన భూపోరాటం సందర్భంగా పెనుమదం తాలూకా తుమ్మగొన్న గ్రామంలో 24 గురును అరెస్టుచేసి పెద్దాపురం కోర్టు కొట్టివేయబడింది.

తహశీల్దారుకు మెమొరాండం

ఏలూరుకరంకమ్యూనిస్టు సమితితరపున తహశీల్దారుకు ఒక మెమొరాండం ఇటీవల యివ్వబడింది. నిత్యావరలు రోజురోజుకు పెరుగుతున్నవి. జీవితావసరవస్తువుల ధరలు కూడా పెరుగుచున్నవి. కనుక వెంటనే చౌకడిపోలు పెట్టాలని రాష్ట్రంలండు దొంగ రవాణాను అరికట్టాలని ఈ కరువు సమయంలో 4 నెలలకు సరిపడా నిత్యావస్తువులు నిల్వ చేయాలని, చౌకడిపోలు ద్వారా ప్రజలకు అమ్మించాలని మెమొరాండంలో కోరడమైంది. తహశీల్దారు సమాధానం చెపుతూ సాధ్యమైనంత త్వరలోనే ఈ పనులు చేస్తామని హామీ ఇచ్చారు.

హరిజనవిద్యార్థుల సమావేశం

ఇటీవల విడుదలయినున్న హరిజన విద్యార్థులకు కొన్నాడు తాలూకా షెడ్యూలు కులాల విద్యార్థుల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ డి. జనార్దనరాజు అధ్యక్షతన సమావేశమయ్యారు.

కాలేజి విద్యార్థులకు ప్రత్యేక గవర్నమెంటుహాస్టలు ఏర్పాటుచేయాలని నిరుద్యోగులైనహరిజన పట్టభద్రులకు ప్రభుత్వ ఉద్యోగాలియివ్వాలనీ రక్షణ వసతియుండేలా నిరర్థకమైన వ్యాపారం కొరకు ఏర్పాట్లు చేయాలని సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారిని కోరుతూ తీర్మానించారు.

సంఘీభావ్యమ్ పుతికి సంకల్పం తెలియజేశారు.

నిడదవోలు ఆర్. టి. సి. ఎంప్లాయిస్ యూనియన్ కార్మికుల సమావేశం

నిడదవోలు ఆర్. టి. సి. ఎంప్లాయిస్ యూనియన్ కార్మికుల జనరల్‌బాడి సమావేశం యీ నెల 6 న శ్రీ జాన లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆర్. టి. సి. కార్మికనాయకులు శ్రీ పై. వి. రావు ప్రసంగిస్తూ యిటీవల మేనేజ్‌మెంటుతో జరుదుపడిన అగ్రిమెంట్ దరిత్రాత్మకమైనదనీ, అందువల్ల లభించే సౌకర్యాలకు, వేతనాలకు కార్మికులు తమ హర్షం తెలియచేస్తున్నారని అన్నారు. కాని, మద్రాస్ నాయకులు అగ్రిమెంట్ కు వక్రభాష్యం చెప్పి కార్మికులను గందరగోళం పెట్టాలని చూస్తూవున్నారని, ఇంకా అనేక సమస్యలపై మేనేజ్‌మెంట్‌తో మాట్లాడవలసి వుందని, కార్మికులు బర్యంగా వుండి యూనియన్‌ను బలపర్చుకోవాలని ఉద్బోధించారు. ఇంకా శ్రీ మూకెళ్ళ నరసింహారావు, శ్రీ జాన లక్ష్మణరావు మాట్లాడారు. శ్రీ పై. వి. రావుకు కార్మికులు సన్మానం జరిపారు. డిపో కన్వీనర్ మహ్మద్ షరీఫ్ అభినందనలు తెలియచేశారు.

డిపో మేనేజర్‌కు వీడ్కోలు

నిడదవోలు ఆర్. టి. సి. డిపో మేనేజరు శ్రీరామాంజనేయులు ప్రమోషన్‌పై హైదరాబాద్ బదిలీ అయి, వెళ్లుతున్న సందర్భంగా స్థానిక ఆర్. టి. సి. డిపోలో వీడ్కోలుసభ జరిగింది. సభలో డివిజనల్ కంట్రోలర్ శ్రీ రామకృష్ణ, డిపో యూనియన్ కన్వీనర్ శ్రీ మహ్మద్ షరీఫ్ స్వాగతం చెప్పారు. శ్రీ రామాంజనేయులను గురించి డివిజనల్ కంట్రోలరు శ్రీ రామకృష్ణ, శ్రీ మూకెళ్ళ నరసింహారావు, శ్రీ జాన లక్ష్మణరావు, డిపో సూపర్వైజరు మాట్లాడారు. కార్మికులు జ్ఞాపకార్థం బంగారు ఉంగరం శ్రీ రామాంజనేయులుకు బహూకరించారు. శ్రీ రామాంజనేయులు ఉచితరీతిని సమాధానం చెప్పారు. అనంతరం టేనీటి విందు జరిగింది.

ప్రారంభోత్సవ సభలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రామిరెడ్డి ప్రసంగిస్తున్నారు.

తిరుపతిలో రష్యన్ భాషా తరగతులకు ప్రారంభోత్సవం

తిరుపతి, ఆగస్టు 17

ఇస్కాన్ తిరుపతిశాఖ, అధ్యాత్మిక ఈ నెల 5 వ తేదీ ఇస్కాన్ రష్యన్ భాషా తరగతులకు ప్రారంభోత్సవ జరిగింది.

ఈ సందర్భంలో జరిగిన సభకు రూపా అనుమతి సర్జన్ డాక్టర్ కె. విశ్వేశ్వరయ్య అధ్యక్షత వహించారు. స్థానికసారి టెక్నికల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె. రామిరెడ్డి తరగతులను ప్రారంభించారు.

శ్రీ రామిరెడ్డి ప్రసంగిస్తూ నేటి పరిస్థితులలో రష్యన్ భాషాధ్యయనం చాలా అవసరమని చెప్పారు.

అనంతరం తిరుపతిలో రష్యన్ భాషా తరగతులు నిర్వహించే దాదాత్మ స్వీకరించిన శ్రీ యస్. యస్ రాజన్నారు ప్రసంగించారు. సోవియట్ యూనియన్‌లోని 15 రిపబ్లిక్కులలో 136 భాషలు వర్ధిల్లుతున్నట్లు అయిన చెప్పారు.

స్థానిక ఇస్కాన్ శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. కె. యం. గుమ్మడి ప్రసంగిస్తూ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు నిర్వహించవలసిన రష్యన్‌భాషా తరగతులు ఆలస్యమైనందునఇస్కాన్ ఆ బాధ్యత స్వీకరించిందని చెప్పారు

పశ్చిమవిద్యాలయ సిండికేట్ సభ్యుడు శ్రీ యం. బలరామరెడ్డి ప్రసంగిస్తూ యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ కొఠారి కమిషన్‌లాంటి అనేక విద్యాకమిషన్లు రష్యన్ భాషాధ్యయనాన్ని విశ్వవిద్యాలయాల్లో ఏర్పాటు చేయాలని కోరినట్లు చెప్పారు.

ఇంకా, శ్రీ వెంకటేశ్వరగోవిందరాజస్వామి ఆంధ్ర కళాశాల ఇంగ్లీషు ప్రొఫెసర్ శ్రీ యస్. శ్రీనివాసులు నాయుడు స్థానిక అడ్వొకేట్ శ్రీ శ్రీనివాసదేవర్ పశ్చాధ్యక్షులు డాక్టర్ పిల్లయ్య తదితరులు ప్రసంగించారు.

వివరాలు

ఈ నెల 6 వ తేదీనుండి యిప్పటి రష్యన్ భాషా తరగతులు ప్రారంభమైనవి యిప్పటికి 36 మంది విద్యార్థులు యీ తరగతులలో చేరారు. ప్రతి శని, ఆదివారాలలో యీ తరగతులు నిరాటంకంగా జరుగుతాయి. ప్రతి విద్యార్థి నెలకు రు. 6 లు ఫీజు చెల్లించాలి కొంతమందివిద్యార్థినులుకూడ వీరిలోవున్నారు

స్వాతంత్ర్య రజతోత్సవాలు

కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం వద్ద

విజయవాడ, ఆగస్టు 15

భారత రజతోత్సవాల సందర్భంగా జిల్లా, పట్టణ సమితి కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

14 వ తేదీ రాత్రి 12 గంటలకు జరిగిన ఉత్సవానికి దాదాపు రెండు వందల మంది హాజరయ్యారు

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పట్టణ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ పెద్దింటి సుబ్బారావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.

లెనిన్‌భవన్‌వద్ద నేటి ఉదయం జాతీయ పతాకాన్ని, అరుణపతాకాన్ని ఆవిష్కరించారు

విజయటాకీస్ వద్ద

విజయటాకీస్ వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ ఉత్సవం నేటి ఉదయం ఘనంగా జరిగింది.

పురప్రముఖులు పలువురు యీ ఉత్సవానికి హాజరయ్యారు.

స్వాతంత్ర్య సమరంలో పాల్గొని రెండు వత్సర సంవత్సరాలపాటు కారాగారశిక్ష అనుభవించిన శ్రీ అవంచ రామబ్రహ్మంగారికి యీ సందర్భంగా సన్మానం జరిగింది.

విజయవాడ రైస్ మర్చంట్సు అసోసియేషన్ కార్యాలయంలో నేటి ఉదయం జాతీయపతాక ఆవిష్కరణ జరిగింది.

సంఘ అధ్యక్షులు శ్రీ జి. సుబ్బారావు పతాకాన్ని ఆవిష్కరించారు.

విజయవాడ పి. & టి. ఉద్యోగుల ఆందోళన

విజయవాడ ఆగస్టు 17

తమ డిపార్టుమెంటు సాధనకై ఆగస్టు 19 నుండి 22 వరకు బ్యాడ్జీలు ధరించి ఆఫీసులకు హాజరవ్వాలని, ఆఫీసుముందు ప్రదర్శనలు జరపాలని విజయవాడ రాంతరపాలా ఉద్యోగులు నేడు నిర్ణయించారు.

శ్రీ గుమ్మడి దినకరరావు అధ్యక్షతన నేడిక్కడ సమావేశమైన రాంతరపాలా ఉద్యోగుల సమన్వయ కమిటీ ఈ నిర్ణయం చేసింది.

సెలవుకొరకు రాంతి రపాలా అనుమతి డాక్టరునుండి మాత్రమే మెడికల్ సర్టిఫికెట్ పొందాలన్న ఉత్తర్వును ఉద్యోగులు నిరసిస్తున్నారు. రాంతి రపాలా ఆసుపత్రిని గవర్నరు వేట నెంటదుకు వెంటనే మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

గత నాలుగురోజుల నుండి డి. ఇ. పి. ఆఫీసులోని మూడు, నాలుగు తరగతుల ఉద్యోగులు, ఆర్. యమ్ యస్, ఆఫీసులోని ఉద్యోగులు పై డిమాండ్లపై ప్రతి రోజు ఆఫీసుల ముందు ప్రదర్శనలు జరుపుతున్నారు.

జి.డి.ఆర్.తో పూర్తి స్థాయి దౌత్యసంబంధాలఆవశ్యకత

—గుంటూరు సభ డిమాండ్

గుంటూరు, ఆగస్టు 17

భారతదేశానికి జి. డి. ఆర్. (తూర్పు జర్మనీ) నిజమైన దుత్రదేశమని స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా జి.డి.ఆర్.తో దౌత్యసంబంధాలు పెట్టుకోవాలని స్నేహవారోత్సవ సందర్భంలో ఇటీవల జరిగిన సభలో వక్తలు ఉద్ఘాటించారు.

ఈ నెల 11 వ తేదీ గుంటూరులో ఇస్కాన్ మేడపైన యీ సభ జరిగింది. ఇండో-జి. డి. ఆర్. మిత్రమండలి గుంటూరు శాఖ అధ్యక్షులు శ్రీ డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. ఇండో జి. డి. ఆర్. మిత్రమండలి 10 వ వార్షికోత్సవం కూడా జరిగింది.

శ్రీ వావిలాలగోపాల కృష్ణయ్య ప్రసంగిస్తూ, జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ గుర్తింపు పైనను భారతదేశం సోషలిస్టు శిబిరంలో వుంటే సంబంధాలను నిర్మయించాల్సి వుంటుందని అన్నారు.

గుంటూరు 1 కాలేజ సభ్యుడు శ్రీ వెంకటరత్నం మాట్లాడుతూ అపారమైన మానవత - హృదయస్పందన జి. డి. ఆర్. ప్రజలలో కన్పిస్తుందని అన్నారు.

ఇస్కాన్ గుంటూరుశాఖ అధ్యక్షులు శ్రీ గోళ్ళమూడి నారాయణరావు మాట్లాడుతూ ఇస్కాన్ తరపున ఇండో జి డి ఆర్. మిత్రమండలిని అభినందించారు. ప్రజల ఒత్తిడి తీవ్రంగా వుంటేనే భారత ప్రభుత్వం జి. డి. ఆర్. తో పూర్తి దౌత్య సంబంధాలు పెట్టుకొంటుందని అన్నారు.

అనంతరం లుముంబా యూనివర్శిటీలో ఉన్నత విద్యాభ్యాసానికి మాస్కోవెళుతున్న ఆంధ్ర మహిళ డానకీనాథ్‌ను అభినందిస్తూ డాక్టర్ నాగేశ్వరరావు, శ్రీ గోళ్ళమూడి నారాయణరావు, శ్రీ యన్. వెంకటరత్నం, శ్రీ మాదుమాసి వెంకటాచార్య మున్నగువారు ప్రసంగించారు.

సందేశాలను ఇండో జి. డి. ఆర్. మిత్రమండలి కార్యదర్శి శ్రీ కె. రంగదాసు చదివారు.

జాతీయగీతాల పోటీలు

స్నేహవారోత్సవాల సందర్భంగా ఈ నెల 10 వ తేదీ సాయంత్రం ఇస్కాన్ మేడపై జాతీయ పాటలపోటీలు జరిగినవి. అయిదు సంవత్స

మార్కెట్ ధరలు

విజయవాడ, ఆగస్టు 18

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందజేసిన 17-8-72 నాటి లోన ధరలు (క్వింటాల్‌నకు సంచి ఖర్చులు పన్నులు మినహా).

ధాన్యం

	నెంబర్లు	అమ్మకపు
విజయవాడ	96-00	80-00

బియ్యం

విజయవాడ	145-00	120-00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	150-00	245-00
రాజమండ్రి	145-00	245-00
గుంటూరు		

	పెసలు	శనగలు
విజయవాడ	175-00	140-00
రాజమండ్రి	180-00	
గుంటూరు		

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ		445-00
నంద్యాల	210-00	425-00

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి		
తాడేపల్లిగూడెం	180-00	174-00

ధనియాలు

విజయవాడ	268-00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	240-00	195-50
కడప		

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు		

ప్రత్తి

	పొరం	లక్ష్మి
ఆదోని (ప్రత్తి)		

చింతపండు

	1వ రకం,	2వ రకం
విజయవాడ	200-00	180-00

కొబ్బరికాయలు

(1000)	కొత్తవి,	పాతవి
విజయవాడ	420-00	470-00
పాలకొల్లు	360-00	400-00

బంగారం వెండి

విజయవాడ

నక్సలైట్ నాయకుడు రవూఫ్ అరెస్టు

తరిమెల నాగిరెడ్డి పత్రికా ప్రకటన

అనంతపురం, ఆగస్టు 17

అనంతపురం జిల్లాకు చెందిన నక్సలైట్ నాయకుడు శ్రీ రవూఫ్‌ను ఇటీవల వరంగల్ జిల్లా, ములుగుతాలూకాలో పోలీసులు అరెస్టు చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నదని ప్రముఖ నక్సలైట్ నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి నేడిక్కడ ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీయుతులు బండయ్య, వెంకటేశ్వరరావులతో పాటు ఆయనను అరెస్టు చేశారని, వారిప్పుడు ఎక్కడ వున్నారో తెలియరావడం లేదని, ఈ విషయమై వారి బంధువులు ప్రస్తావితులు, తదితరులు ఆందోళన చెందుతున్నారని ఆ ప్రకటనలో తెల్పారు.

వారిని చారంకిందటే అరెస్టుచేసినప్పటికీ మేజిస్ట్రేట్ కోర్టు ముందు ఇంకా హాజరు పరచలేదని ఆ ప్రకటన పేర్కొన్నది.

శ్రీ రవూఫ్ దాదాపు 20 ఏళ్ళపాటు కమ్యూనిస్టుపార్టీలో పనిచేశారు.

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ప్రదర్శనలు, పికెటింగ్‌లు

విజయవాడ, ఆగస్టు 18

భూగరిష్ఠ పరిమితి బిల్లులోని లొసుగులను తొలగించాలని, చౌకడిపోలు తెరవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాపితంగా కమ్యూనిస్టుపార్టీ పిలుపు మేరకు ప్రదర్శనలు, పికెటింగ్‌లు జరిగాయి.

(తొలి వార్తలు నిన్నా మొన్నా ప్రకటించాము.)

చీరాలలో

చీరాల, ఆగస్టు 18

ఈ నెల 14 వ తేదీన చీరాల తాలూకా కమ్యూనిస్టు సమితి, చీరాల సిటీ డ్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన చీరాల ఐ. యల్. టి. డి. కార్మికులు 100 మంది, ఆంధ్రపేట, వేటపాలెం, పందెళ్ళపల్లిలోని చేనేత కార్యకర్తలు 100 మంది, చీరాల పట్టణంలోని కార్మికులు 100 మంది మొత్తం 300 వందల మంది చీరాల ఐ యల్. టి డి వర్కర్సు యూనియన్ ఆఫీసు వద్దనుండి అరుణ పతాకాలతో ఉత్సాహంగా జరిపారు.

తాలూకా తహశీల్దారు ఆఫీసు వద్దకు మధ్యాహ్నం 2 గంటల మంది 6 గంటల వరకు ధర్నా జరిగినది. చీరాల తాలూకా కమ్యూనిస్టు పార్టీ, చీరాల సిటీ డ్రేడ్ యూనియన్ కౌన్సిల్, చీరాల ఐ. యల్. టి డి వర్కర్సు యూనియన్ తరపున సరిమైన భూసంస్కరణల చట్టం కావాలి. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన భూసంస్కరణల చట్టంలోని లొసుగులను తొలగించాలి చీరాల ఏరియాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి ఒక్కొక్క వాడుకు ఒక్కొక్క చౌకడిపో ఏర్పాటుచేయాలి. కిలో బియ్యం రు. 0-80 పైసలకు అమ్మాలంటి. డిపోలై పెన్సుదార్లకు డైరెక్టుగా పుడ్ కార్పొరేషన్ నిల్వలనుండి బియ్యంఅందజేయాలని తహశీల్దారుకు మెమొరాండం అందజేశారు. తహశీల్దారుగారుమెమొరాండంలోని అంశాలను పరిశీలించి పరిష్కరించుటకు కృషి చేస్తానని హామీ యిచ్చారు.

పిఠాపురంలో

తూర్పు గోదావరి జిల్లా పిఠాపురంలో డిప్యూటి తహశీల్దారు ఆఫీసుకు ఎదురుగా తాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ధర్నా జరిగింది. జరిపారు.

దీనికి తాలూకాపార్టీ కార్యదర్శి మొగలి సూర్యారావు, రావు శ్రీరంగనాయకులు, తరపాక కలువులు, గుత్తిన చినమిస్మిరాజు, కోనేటి వీరాస్వామి, పేనుగొండ వెంకటరత్నం, శేషదారపు అప్పలరాజు, విద్యాపు వెంకట్రాజు వగైరాలు నాయకత్వం వహించారు.

భద్రాచలంలో 1200 మందితో ప్రదర్శన

భద్రాచలం, ఆగస్టు 18

ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ పిలుపునందుకొని, ఈనెల 14 వ తేదీన భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టుపార్టీ, మరియు డివిజన్ వ్యవసాయ కార్మికసంఘాల నాయకత్వాన 1200 మందితో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగినది.

భూసంస్కరణలచట్టంలోని లొసుగులను తొలగించి సమగ్రమయిన చట్టాన్ని తేవాలని కోరుతూ ప్రదర్శన జరిగినది డివిజన్‌లోని 64 గ్రామాలనుండి గిరిజనులు, హరిజనులు, ఇతర పేద ప్రజలు వచ్చి పాల్గొన్నారు.

ప్రదర్శకులు భద్రాచలం సబ్ కలెక్టరు కార్యాలయానికి చేరుకొని, అక్కడ సబ్ కలెక్టరుకు మెమొరాండం సమర్పించారు.

ఈ ప్రదర్శనకు జిల్లా వ్యవసాయకార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ వి. భూపతిరావు, డివిజన్ కమ్యూనిస్టుకౌన్సిల్ సభ్యులు కన్నెవీరిచు, చీపురు తిరుపతి, కుంజా ముద్దయ్య, కొర్సా పెండయ్య, శ్రీనివాసరావు వగైరాలు నాయకత్వం వహించారు.

మెమొరాండంను సబ్ కలెక్టరు సహానుభూతితో విని, పరిశీలిస్తామని చెప్పారు.

ఆనంతరం ఆల్ టి. సి. సభ్యస్థానం సమీపంలో 1500 మంది ప్రజలతో బహిరంగసభ జరిగింది. శ్రీ పుండా సూర్యయ్య అధ్యక్షత వహించారు. సభలో భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టు సమితికార్యదర్శి వి. భూపతిరావు ప్రసంగించారు. ప్రజలు పోరాటాలకు సిద్ధపడాలని, ఎప్పుడు పిలిస్తే అప్పుడు బయలుదేరి పోరాటాలలో ప్రదర్శనలు జరపాలని అప్పుడే ఈ ప్రభుత్వం ప్రజల కోర్కెలను మన్నిస్తుందని తెలిపారు. ఈ సారి కరువు పరిస్థితులు యింకా భయంకరంగా మారి ఇక ఏప్రిల్‌లో అకలి బాధలు తప్పవని చెప్పారు.

ఈ పరిస్థితులలో ప్రజలు తమ కర్తవ్యాన్ని గుర్తించి, ఏ పోరాటానికైనా సిద్ధపడాలని, అనాడే ప్రజలకు రక్షణ వుంటుందని తెలుపుతూ కరతాళధ్వనుల మధ్య తమ ప్రసంగాన్ని ముగించారు.

జంగారెడ్డిగూడెం

పశ్చిమ గోదావరిజిల్లా జంగారెడ్డిగూడెం ప్రాంతపు వ్యవసాయ కార్మికులు, రైతులు, కూలీలు, కమ్యూనిస్టు యువకులు అధిక సంఖ్యలో గ్రామం అన్నివైపుల నివాదాలు యిస్తూ బారెగి గ్రామంమధ్యలోగల చౌరువద్ద శ్రీ సుద్రు అప్పారావు అధ్యక్షతన యీనెల 13న బహిరంగ సభ జరిపారు.

కమ్యూనిస్టు నాయకులు శ్రీ షరీఫ్ సమావేశ ప్రాధాన్యతను వివరిస్తూ బరుగుబాళ్ళ మీద ప్రభుత్వం ఎంత క్రూరంగా విరుచుకుని పడుతూవుంటో, గతవిడి గనుల యాజమాన్యం ఆక్షలాది రూపాయలు పోగొట్టుతూవున్నా నిర్దిష్ట ఎక్కించుకుంటూవున్న సంఘటనలను ఉదహరించారు.

యువజన కమ్యూనిస్టు నాయకులైన శ్రీ డి. వి. వి. యస్. వర్మ భూసంస్కరణల ప్రాధాన్యత - అశేష జనానికి అదీ పుపాది కల్పించు అవకాశం - ప్రస్తుత బిల్లు కలిమికలవాళ్ళకు ఎలా కట్టబెడుతుందో వివరించి పోరాటానికి సిద్ధంకాక తప్పదని హెచ్చరించారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రసంగిస్తూ 25 సంవత్సరాల కాంగ్రెసు పాలనలో ప్రజా జీవితం ఎంత దుర్భరంగావుంటో, ఆహార దినుసులు అధికధరలకు ప్రభుత్వం ఏ విధంగా కారణమో స్పష్టం చేసి సుప్రసిద్ధమైన వ్యవస్థకై యీ ప్రభుత్వంతో పోరాడక తప్పదన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వం రాష్ట్రంలో అత్యవసర పరిస్థితు లేర్పడినట్టు గమనించి తక్షణం యీక్రింది చర్యలు తీసుకోవాలని యీ సమావేశం డిమాండ్ చేస్తున్నది.

1. రాష్ట్ర వ్యాపితంగా కరువు నివారణ పనులు పెద్ద యెత్తున వెంటనే ప్రారంభించాలి. వీటిని సుమ్మర కార్యక్రమాల క్రింద తీసుకోవాలి. శాశ్వతంగా కరువు నివారణకు రోడ్డుదే పెద్ద ప్రాజెక్టుల పని కూడ చేపట్టాలి.

2. ఏకరూపంగా జీవనానికి గుర్తైన పెద్ద ప్రాంతాలను, గిరిజన ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించి తగిన ఉత్పత్తుల తీసుకోవాలి. హామీన్ కోడ్‌కూడా అప్లయిచేయాలి.

ఈ ప్రాంతాలలో గంజి కేంద్రాలను వెంటనే ప్రారంభించి, ప్రజల ప్రాణాలను కాపాడాలి.

3. రైతాంగానివున్న అన్ని రకాల రుణాల వసూళ్ళు వాయిదా వేయాలి, వెంటనే పరపతి సౌకర్యం కలిగించాలి.

4. వ్యవసాయ కార్మికులకు వ్యక్తిగత పూచీమీద వడ్డీలేని కరువు అప్పులు ఇవ్వాలి.

5. మిల్లర్లు, భూస్వాముల దగ్గరున్న ధాన్యపు స్టాకులను ప్రభుత్వం వెంటనే కరువు కోవాలి.

6. ప్రతి పంచాయితీ ఏరియాలో చౌకడిపోలు ఏర్పాటుచేసి, అవసరమైన ఆహారధాన్యాలను అమ్మే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి.

7. నికృష్ట జీవితంలో వున్న పేదలకు అధిక ధరలకొనటం సాధ్యంగాదు. కనీసం కిలో బియ్యం, గోధుమలు 75 పైసలకు దొరుకున, జొన్నలు 50 పైసలకు దొరుకున పేదలకు అమ్మాలి. అవసరమైన పక్షంలో యిచ్చి యీ ధరకు అమ్మాలి.

8. మంచినీటికొరత నివారణకై వెంటనే తగిన ఏర్పాట్లు చేయాలి.

9. మొత్తం కరువు నివారణ కార్యక్రమం. చౌకగా ప్రజలకు ఆహారధాన్యాలు అందించే కార్యక్రమము, వ్యవసాయ కార్మిక సంఘం, యితర ప్రజాసంఘాల ప్రతినిధులతో ఏర్పడిన కమిటీల ఆజమాయిషిలో సాగాలి.

ఈ కార్యక్రమాన్ని వెంటనే అమలు జరిపించుటకు పెద్ద యెత్తున ప్రజా సమీకరణ గావించాలి. ప్రజలు పెద్ద ఎత్తున కదలనిదే యీ కార్యక్రమం సరిగా అమలు జరుగుట కష్టమని గత అనుభవం ఋజువు చేస్తున్నది. వెంటనే జిల్లా తాలూకా సంఘాలు కదలి యీ క్రింది కార్యక్రమాన్ని అత్యవసరంగా చేపట్టాలి.

1. ఆగస్టు 28 నుండి చెప్పెందుకు 2 వ తేదీ వరకు ప్రభుత్వాధీనులముంటు ధర్నాలు లేదా నిరాహారదీక్షలు సాగించాలి. ఈ కార్యక్రమాన్ని బలపరుస్తూ ప్రజలు గ్రామ గ్రామాన ప్రచారం సాగించాలి. ప్రతి తాలూకాలోను ధర్నాలు లేదా నిరాహార దీక్షలు జరగేట్లు చూడాలి. ప్రజా సమీకరణ గావించాలి.

2. శాశ్వత రాష్ట్ర వ్యాపితవెటెంగెలాన సాగించాల్సివున్నది. దీనికై తయారుగావాలి.

3. కరువు పనులు అమలుజరుగుచోటనం, చౌకగా, సక్రమంగా ధాన్యం అభించేందుకు వ్యవసాయ కార్మికసంఘ కార్యకర్తలు ప్రజలకు రక్షణ నివ్వాలి.

కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘాలు, ట్రేడ్ యూనియన్, విద్యార్థి, యువజన మహిళా సంఘాలు, యితర ప్రజాతంత్రశక్తులతోనూ కలిసి యీ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగాఘోనసమావేశంకోరుచున్నది

ఈనాడు మన రాష్ట్రంలో ఏర్పడిన యీ భయంకర జీవనపరిస్థితులను అధికార వర్గం అధిక ధరల నివారిస్తాని చెబుతూ కొనటంలో ప్రజలతోపుండి, వారి కార్యోద్యమములనుచేసి అన్నివిధాల సహాయపడాలని కార్యకర్తలందరిని ఈ సమావేశం కోరుతోంది. వెంటనే కదలాలి. కార్యోద్యమములు కావాలి.

మొరాకోకు వైమానిక సిబ్బంది అప్పగింత

బ్రిటన్ నిర్ణయం

లండన్, ఆగస్టు 18

జిబ్రాల్టర్‌లో హెలికాప్టర్ కుండి దిగిన బందిపోటు మొరాకో వైమానిక సిబ్బందికో ముగ్గురుసభ్యులను తిరిగి మొరాకో పంపిస్తామని బ్రిటన్ ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

ఆ ముగ్గురూ నాన్ కమిషన్డ్ ఆఫీసర్లు, ఇక్కడి మొరాకో రాయబారి బ్రిటన్ విదేశాంగ స్టేట్ మంత్రితో సమావేశం జరిపిన అనంతరం అధికారికంగా ఈ విషయం ప్రకటించారు. మొరాకో తిరుగుబాటులో రాజు పాల్గొనలేదని బ్రిటన్‌లో తమకు ఆధారాలు ఇవ్వాలని సిబ్బంది సభ్యులు కోరారు. అయినప్పటికీ బ్రిటిష్ ప్రభుత్వం మాత్రం వారిని తిరిగి పంపివేయడానికి నిర్ణయించింది. మొత్తం బందుగురినీ తిరిగి పంపాలని మొరాకో కోరింది. మిగతా ఇద్దరిని బ్రిటన్ ప్రభుత్వం ఇంకా గుర్తించలేదట.

విమాన స్థావరాల స్వాధీనం

రాబాట్, ఆగస్టు 17

మొరాకో రాజు హసన్‌పై రాబ్బులు విఫలమయిన అనంతరం రాజుకు విశ్వాస పాత్రులైన సైనికులు వైమానిక స్థావరాలను నిన్న ఆక్రమించారు.

తిరుగుబాటుదారులకు నాయకుడుగా చెప్పబడుతున్న కమాండెంట్ మలాఏ్‌కొలిరాను అరెస్టుచేశారు. ఇటీవలనే ఆయనకు ప్రమోషన్ లభించింది.

ఆహారధాన్యాలవ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలి

శాసనమండలిలో శ్రీ కనపర్తి నాగయ్య ప్రసంగం

హైదరాబాద్, ఆగస్టు 18

రాష్ట్రంలో ఏర్పడ్డ భీకర కరువు పరిస్థితులదృష్ట్యా 'హామీన్‌కోడ్'కు అమలుజరిపి, కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా కేటాయింపులు పొందాలి. ఆహారధాన్యం వ్యాపారాన్ని, వంపిణీని ప్రభుత్వమే చేపట్టాలని, నిన్న సాయంత్రం శాసనమండలిలో కరువు పరిస్థితిపై జరిగిన చర్చలోపాల్గొంటూ కమ్యూనిస్టు పక్ష సభ్యులు శ్రీ కనపర్తి నాగయ్య డిమాండ్ చేశారు.

వరుసగా మూడు సంవత్సరాలు కరువు రావడంలో పరిస్థితి భయానకంగా తయారైంది. ఇంత భయానకంగావున్నా కరువు నివారణ చర్యలకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రు. 3 కోట్లు కేటాయించడం, ప్రభుత్వం కరువు పరిస్థితిని తక్కువ అంచనా వేస్తున్నదని పెల్లడవుతుంది.

గ్రామీణ ప్రాంతంలో తిండిగింజలు లేక పోవడమే గాకుండా, త్రాగే నీరు కూడా లభ్యంకాని దారుణ పరిస్థితులు ఏర్పడ్డాయి.

పశుగ్రాసం లభ్యం గావడంలేదు. ప్రభుత్వ ఆహార ధాన్యాల ప్రొక్యూర్‌మెంట్ పాలసీ పూర్తిగా విఫలమయ్యింది. పశువ సానంగా ప్రజలు మిల్లర్ల చేత దోచుకోబడుతున్నారు, కనుక ప్రభుత్వం ఆహారధాన్యాల వ్యాపారాన్ని, వంపిణీని చేపట్టి ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు.

నియ్యం తదితరమైన ఆహార ధాన్యాలను గ్రామాలలో కూడా ప్రభుత్వం, చౌక డిపోలను నెంకాల్సి, కార్డు పద్ధతిపై వంపిణీ చేయాలని, దుంచినీటి సమస్యను సత్వరమే పరిష్కరించాలని, క్షామ కరువు నివారణ చర్యలను చేపట్టాలని శ్రీ నాగయ్య కోరారు.

ఆహార ధాన్యాలను జనాభా ప్రాతిపదికపై సరఫరా చేయాలని శ్రీ ఎస్. టి. పి. పి. కూర్మాదాయ్యలు అన్నారు.

అవసరమైతే ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొని ప్రజలకు వంపిణీ చేయాలని శ్రీ ఎస్. పి. జగన్నాథరావు కోరారు.

కరువు నివారణ చర్యలకు ప్రతి జిల్లాకు కోటి రూపాయలు కేటాయించాలని అకలి చావులు పెరిగే సూచన లున్నాయని, ఇప్పటికే గ్రామీణ ప్రాంతంలో గడ్డలు తినవలసి వచ్చిందని, తక్షణమే ప్రభుత్వం కరువు పనులు చేపట్టాలని, అందుకు కేంద్రంపై వత్తిడితెచ్చి, అధిక కేటాయింపులుపొందాలని శ్రీమతి కనకరత్నమ్మ కోరారు.

శ్రీ ఎల్. ఎస్. రాజు: ఆహారధాన్యాలతో పాటు మంచినీటికికూడా కరువు వచ్చింది. కరువు నివారణ చర్యలకొరకై కేంద్రం నుంచి అధిక ధనాన్ని పొందాలి.

శ్రీ రామచంద్రయ్య: కరువు విలయ తాండవం చేస్తున్నది. శాస్త్రీయ పద్ధతుల్లో సత్వర కరువు నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఆహార ధాన్యాల దొంగవ్యాపారులను, నిల్వదారులపైనయినా ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగాచర్యలుతీసుకోవాలి. చౌకడిపోలు ప్రజలకు ఉపయోగ పడకపోగా, జేబులు నింపుకొనే కేంద్రాలుగా తయారయ్యాయి.

శ్రీ అక్కల కోటయ్య: ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంటు పాలసీ లోపభూయిష్టంగా వుంది. ప్రొక్యూరుచేసిన ధాన్యం కేంద్రానికిచ్చివేసే కరువు పరిస్థితిలో కేంద్రంపై అరాపడి భిక్షంఎత్తుకొనే పద్ధతి సరైంది కాదు.

శ్రీ జి. లచ్చన్న: కరువు పరిస్థితిపై ప్రభుత్వం సభకిచ్చిన నోట్ వాస్తవ దూరంగా వుంది. ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవటంలో విఫలమైతే, కరువు తీవ్రతకు చేరుకొనే ప్రమాదమున్నది.

విద్యుత్ రేట్లను వాయిదా వేయకుండా పూర్తిగా రద్దుచేయాలి. ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంటు పాలసీ లోపభూయిష్టంగా వుంది.

శ్రీయుతులు పై. వి. రంగారెడ్డి, యం. సంగారెడ్డరావు, పై. నారాయణస్వామి, శ్రీమతి పై. సావిత్రదేవి ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు.

కరువు నివారణకు సహాయ కార్యక్రమాలు

శాసనమండలిలో పలువురి డిమాండ్

హైదరాబాద్, ఆగస్టు 17

కరువు నివారణ సహాయ కార్యక్రమాలను అత్యవసర ప్రాతిపదికపై చేపట్టాలని నేటి సాయంత్రం శాసన మండలిలో అన్ని పక్షాల సభ్యులు డిమాండ్ చేశారు.

ఇక్కలాని పేద ప్రజానీకానికి పనులు కల్పించటానికి సుమ్మర కార్యక్రమం రూపొందించాలని, కపీసం రు. 50 కోట్లు కేంద్రం నుంచి రాబట్టాలని కమ్యూనిస్టు పక్షనాయకులు శ్రీ పై. వి. కృష్ణారావు కోరారు.

రాష్ట్రంలో నేడు ఏర్పడి వున్న దుర్భర కరువు పరిస్థితుల గూర్చి శాసనసభ్యులు నెరు నాలుగు గంటలకు పైగా చర్చించింది. తండిగింజలకు, పశుగ్రాసానికి, మంచినీటికి కటకట ఏర్పడటం పట్ల సభ్యులు ఆందోళన చేశారు.

శ్రీ డి. యస్. పి. రెడ్డి (జనసంఘ్) చర్చను ప్రారంభిస్తూ చౌక డిపోలను ఎక్కువ చేయాలని, గుర్తింపు కార్డు ప్రాతిపదికపై బియ్యం వంపిణీ చేయాలని కోరారు. ప్రజలు వలసలు పోతున్నారని, తండికి, పశుగ్రాసానికి, మంచినీటికి కటకటగా వుందన్నారు.

శ్రీ పి. కృష్ణమోహనరావు (కాం) ధాన్యాగారాలైన తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోనే మార్కెట్ ధరలలో పోటీ పరులేక ప్రజలు బాధపడుతున్నారు. టూమిలిస్టు రేషన్ ప్రకటించి రుణాల వసూళ్ళను వాయిదా చేయాలి.

కమ్యూనిస్టు నాయకులు శ్రీ పై. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ పేదల పరిస్థితి హృదయం ఉదారకంగా వుందన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు.

వారం రోజుల్లో నిర్దిష్ట కార్యక్రమం చేపట్టక పోతే ఏ పరిస్థితి ఏర్పడుతుందో వూహించలేము. ప్రజల ఆక్రందన ఆలకించకపోతే ప్రజలు తీవ్రంగా స్పందిస్తారు. ప్రజల ఆక్రందన ఆలకించకపోతే ఏర్పడిన కమిటీల అజమాయిషిలో సాగాలి.

ఈ కార్యక్రమాన్ని వెంటనే అమలు జరిపించుటకు పెద్ద యెత్తున ప్రజా సమీకరణ గావించాలి. ప్రజలు పెద్ద ఎత్తున కదలనిదే యీ కార్యక్రమం సరిగా అమలు జరుగుట కష్టమని గత అనుభవం ఋజువు చేస్తున్నది. వెంటనే జిల్లా తాలూకా సంఘాలు కదలి యీ క్రింది కార్యక్రమాన్ని అత్యవసరంగా చేపట్టాలి.

1. ఆగస్టు 28 నుండి చెప్పెందుకు 2 వ తేదీ వరకు ప్రభుత్వాధీనులముంటు ధర్నాలు లేదా నిరాహారదీక్షలు సాగించాలి. ఈ కార్యక్రమాన్ని బలపరుస్తూ ప్రజలు గ్రామ గ్రామాన ప్రచారం సాగించాలి. ప్రతి తాలూకాలోను ధర్నాలు లేదా నిరాహార దీక్షలు జరగేట్లు చూడాలి. ప్రజా సమీకరణ గావించాలి.

2. శాశ్వత రాష్ట్ర వ్యాపితవెటెంగెలాన సాగించాల్సివున్నది. దీనికై తయారుగావాలి.

3. కరువు పనులు అమలుజరుగుచోటనం, చౌకగా, సక్రమంగా ధాన్యం అభించేందుకు వ్యవసాయ కార్మికులు, కార్యకర్తలు ప్రజలకు రక్షణ నివ్వాలి.

కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘాలు, ట్రేడ్ యూనియన్, విద్యార్థి, యువజన మహిళా సంఘాలు, యితర ప్రజాతంత్రశక్తులతోనూ కలిసి యీ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగాఘోనసమావేశంకోరుచున్నది

ఈనాడు మన రాష్ట్రంలో ఏర్పడిన యీ భయంకర జీవనపరిస్థితులను అధికార వర్గం అధిక ధరల నివారిస్తాని చెబుతూ కొనటంలో ప్రజలతోపుండి, వారి కార్యోద్యమములనుచేసి అన్నివిధాల సహాయపడాలని కార్యకర్తలందరిని ఈ సమావేశం కోరుతోంది. వెంటనే కదలాలి. కార్యోద్యమములు కావాలి.

వర్షాలు రాకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

కృష్ణాజిల్లా పరిషత్ స్థాయీ సంఘ నిర్ణయం

విజయవాడ, ఆగస్టు 17

ఆగస్టుచివరి వరకు వర్షాలుపడనట్లయితే జొన్న, పేడుశనగ, ప్రత్తి, మొదలయినవి వండించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కృష్ణాజిల్లా పరిషత్ స్థాయీకమిటీ నేడిక్కడ నిర్ణయించింది.

జిల్లాలోని మొత్తం కరువు పరిస్థితిని సమీక్షించి, తీసుకోవలసిన చర్యలను స్థాయి కమిటీ నిర్ణయించింది.

వర్షం పడనందువల్ల పంట దెబ్బతినే అవకాశం ఉన్నందున ఎక్కువ దిగుబడిని యిచ్చేందుకు వెంటనే కైట్రోజన్ ఎరువులను వాడాలని కూడ సమావేశంలో నిర్ణయించారు. మొత్తం 5.46 లక్షల ఎకరాలలో నాట్లను చేశారు.

విస్తృతంగా ఎరువుల వాడకం పథకం క్రింద కేటాయించిన మొత్తం రు. 45 లక్షలలో వివిధ పంచాయితీలలోని రైతులకు రు. 28 లక్షల మేరకు రుణాలివ్వడం జరిగింది.

విశాఖపట్నం, ఆగస్టు 17

స్వాతంత్ర దినోత్సవసందర్భంగా విశాఖపట్నం సెంట్రల్ జైలు నుండి 94 మంది ఖైదీలను విడుదల చేశారు.

మరొక 234 మంది ఖైదీలకు శిక్ష కాలం కొంత తగ్గించబడింది. వీరిలో నక్సలైట్ ఖైదీలుకూడా వున్నారు.

ముఖ్యమంత్రి సమాధానం

వర్షాభావం, కరువు పరిస్థితివల్ల ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనేందుకు సమిష్టి కార్యక్రమాన్ని రూపొందించాల్సిందిగా శాసన మండలిలో చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు అన్ని పార్టీల సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

నెలకు 28 వేల టన్నుల ఆహారధాన్యాల చొప్పున రానున్న నాలుగునెలల కాలంలో కేంద్రం సరఫరా చేయాలని రాష్ట్రం కోరుతున్నదని, దానికి కేంద్రం అంగీకరించిందని ఆయన చెప్పారు.

రాష్ట్ర అవసరాల వివరాల్ని అందనవేస్తున్నట్లు ఆయన చెప్పారు. తీరప్రాంతాల నుండి 2½ లక్షల టన్నుల ఆహార ధాన్యాలు సేకరించామనీ ప్రధాన విల్వాలనుండి 28 వేల టన్నుల్ని తెచ్చామని చెప్పారు. బియ్యం ఎగుమతి చెయ్యాలన్నది ప్రభుత్వ విధానం కాదు. ఉచ్చుడు బియ్యం మాత్రమే ఎగుమతి చేస్తున్నాం అని చెప్పారు. రాష్ట్రానికి ప్రస్తుత సంవత్సరానికి 96 కోట్ల రూపాయల ప్రణాళిక కేటాయింపు లభించినట్టయితే మంచిది. గత సంవత్సరం కేటాయింపు 106 కోట్ల రూపాయలు. అయితే ఈ ఏడు అది రు. 72 కోట్లకు పడిపోయే అవకాశం ఉంది.

దాన్ని 95 కోట్లకు పెంచేందుకై కేంద్రంపై బాగా ఒత్తిడి చేయాల్సివుంటుంది. ప్రణాళిక కేటాయింపు తగ్గిపోతే పరిస్థితి మరింత విషమిస్తుందని ఆయనతెలిపారు.

రాష్ట్రప్రభుత్వం వనరుల సమీకరణలో విఫలమైన దృష్ట్యా ప్రణాళిక కేటాయింపును పెంచడంసాధ్యంకాదని, ప్రణాళికాకమిషన్ వాదిస్తున్నదని అయితే దురదృష్టవశాత్తు తనకు ఢిల్లీకి రావల్సిందిగా ఆహ్వానించిందని ముఖ్యమంత్రి చెప్పారు.

మిల్క్‌వాన్, లారీ ఢీ

విజయవాడలో

విజయవాడ, ఆగస్టు 18

విజయవాడలో గోపాలరెడ్డి రోడ్డుపై గణపతి థియేటర్ సమీపానగల క్రాసింగ్‌లో పాలప్రాజెక్టుకు చెందిన మిల్క్‌వ్యాన్, హైదరాబాద్‌కు చెందిన అమోనియా గ్యాస్ లారీలు నేటి ఉదయం 10 గంటల సమయంలో ఢీ కొన్నాయి.

పాలప్రాజెక్టు వ్యాను క్లీనరుకు గాయాలు తగిలాయి.

నిన్న మధ్యాహ్నం 14 వ నెంబరు సిటీ బస్ బోల్తా విగ్రహంవద్ద ఒక వ్యక్తిని ఢీ కొనగా అతనికి తలమీద బలమైన గాయాలు తగిలాయి.

గత 24 గంటలలో విజయవాడలో రెండు రోడ్డు ప్రమాదాలు జరిగాయి.

ప్రపంచ చదరంగం

15 వ గేమ్ వాయిదా

రేక్‌జావిక్, ఆగస్టు 18

ఇక్కడస్పాస్కీ, విషర్‌లమధ్య ప్రపంచ చదరంగ పోటీలో 15వ గేమ్‌నేడు 41వ ఎత్తు వద్ద రేపటికి వాయిదా పడింది, సంక్లిష్ట పరిస్థితిలో గేమ్ వాయిదా పద్ధతి డాప్ పెర్కొంది.

ఈగేమ్‌లో స్పాస్కీ పరిస్థితి ఏమంత బాగాలేదని కొందరు నిపుణులంటున్నారు. తెల్లపిక్కలంలో ఆడుతున్న స్పాస్కీ గేమ్‌ను డ్రా చెయ్యాలంటే చాలా కష్టపడాల్సి ఉంటుందని వారి అభిప్రాయం. ఈ గేమ్ గనుక విషర్ గెలిస్తే అతడికి స్పాస్కీ కన్న 4 పాయింట్లు అధిక్యత పెరుగుతుంది. ఇప్పటివరకు ప్రపంచ చాంపియన్ షిప్ పోటీల చరిత్రలో 4 పాయింట్ల అధిక్యత ఏర్పడలేదు.

స్పాస్కీ తన 41 వ ఎత్తును సీలుచేసి రిపరీకి బాలర్ షిమిట్‌కి యివ్వడంలో నేడు ఆట వాయిదా పడింది.

ఇంకా 10 గేములు మాత్రమే అడాల్సి ఉంది. విషర్ గెలవాలంటే నాలుగుపాయింట్లు తెచ్చుకుంటేచాలు. స్పాస్కీ గెలవాలంటే 6½ పాయింట్లు రావాలి. ఈ గేమ్ చదరంగ ప్రియులకు చాలా ఆసక్తిదాయకంగా సాగింది.

ఆట నిన్న ప్రారంభమైంది.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు.

పై ఆఫీసువారిచే శ్రీ నడ పడటి సీతారామయ్య, (టీచర్, జి. యస్. ఎలిమెంటరీ స్కూల్, కోవరం, కొడికలపూడి, విజయవాడ తాలూకా

వ్యవసాయశాఖలో రు. 10.78 లక్షల దుర్వినియోగం

మంత్రి రాజీనామాకు పలువురు సభ్యుల డిమాండ్

హైదరాబాదు, ఆగస్టు 14

అనంతపురంలోని జూనియర్ పశిక్షణ కేంద్రంలో జరిగిన రు. 10.78 లక్షల ధన దుర్వినియోగంలో రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్‌కు సంబంధం ఉందని మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నేడు శాసన సభలో అంగీకరించారు.

వ్యవసాయ శాఖ డైరెక్టర్‌ను తక్షణమే సస్పెండ్ చేసి, ఈ విషయంపై సి.బి.ఐ తో దర్యాప్తు చేయించాలని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. డైరెక్టర్‌ను సస్పెండ్ చేయలేకపోతే, మంత్రి వెంటనే రాజీనామా ఇచ్చి తప్పుకోవాలని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు.

దేముళపల్లి శ్రీకృష్ణ సూటి ప్రశ్న

దుర్వినియోగ విషయం రుజువైనా వ్యవసాయశాఖ డైరెక్టర్‌ను సస్పెండ్ చేయడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందని ప్రతిపక్ష నాయకులు శ్రీ దేముళపల్లి శ్రీకృష్ణ సూటిగా ప్రశ్నించారు.

"ఈ దుర్వినియోగం విషయం వ్యవసాయశాఖ డైరెక్టర్లకే ప్రాథమిక విచారణ జరిపించకపోవడం వల్ల, వారు దుర్వినియోగానికి పాల్పడినవారిని కాపాడటానికి ప్రయత్నించారు. సి. దట్టు డి. మూడరిం వెంకటెండింగ్ ఇంజనీర్ శ్రీ హనుమంతరెడ్డి తర్వాత జరిపిన విచారణలో వేలకొద్దులను రక్షించడానికి జరిగిన ప్రయత్నం బయట పడింది. ఇది పెద్దపట్టున ఒక ప్లాను ప్రకారం జరిగిన దుర్వినియోగం." అని శ్రీ రెడ్డి రిపోర్టులో ఉంది. అయినప్పటికీ ప్రభుత్వం ఎందువల్ల ఈ వ్యవసాయశాఖ డైరెక్టర్‌ను సస్పెండ్ చేయలేకపోయింది?" అని శ్రీ శ్రీకృష్ణ ప్రశ్నించారు.

మంత్రి ఒప్పుకోలు

శ్రీరెడ్డి రిపోర్టులో సభ్యులు చెప్పినట్టుగానే ఉందని శ్రీకృష్ణ ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి ఒప్పుకున్నారు. ఈ విషయంలో వ్యవసాయశాఖ డైరెక్టరును సంజాయిషీ ఇవ్వమని కోరామన్నారు. ఆయన జూన్ లోపల సంజాయిషీ ఇవ్వాల్సివుంది. అయినా, ఆయన ఇంతవరకు సంజాయిషీ ఇవ్వకుండా నిమ్మకునీరెత్తినట్టుగా ఊరుకొని ఉన్నట్టు మంత్రి సమాధానంలో తెలిసింది.

మంత్రి రాజీనామాకు శ్రీకృష్ణ డిమాండ్

"ఈదుర్వినియోగంలో డైరెక్టరుసంబంధ ముందని విచారణలో తేలినప్పటికీ, ఆ అధికారిపైన చర్య తీసుకోకపోవటం ప్రభుత్వ అసమర్థతనువ్యక్తంచేస్తోంది. కనుక మంత్రి సత్వరమే తమ పదవికి రాజీనామా చేయాలి. ఈ కేసును సి. బి. ఐ. కి అప్పగించాలి". అని శ్రీకృష్ణ డిమాండ్ చేశారు.

డైరెక్టరును సస్పెండ్ చేయలేని పక్షములో విచారణ జరపడానికి సరా కమిటీని నియమించాలని శ్రీ శ్రీకృష్ణ డిమాండ్ చేశారు.

మంత్రి రాజీనామా చేయాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ డిమాండ్ చేశారు.

దీనిలో సంబంధమున్న అధికారులనూ, డైరెక్టరునూ పదవి, చిన్న ఉద్యోగులను సస్పెండుచేయడం జరిగిందని, ఈ విషయాన్ని కూడా సి. బి. ఐ విచారణకు పంపాలని శ్రీ శ్రీనివాసులురెడ్డి కోరారు.

అనంతపురంజూనియర్ కేంద్రలో రు 10.78 లక్షలు దుర్వినియోగ మైందని, శ్రీయుతులు ఎస్.శ్రీనివాసులురెడ్డి, ఎ. శ్రీరాములు తదితర సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానమిస్తూమంత్రి ఒప్పుకున్నారు.

వ్యవసాయశాఖ అడిషనల్ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్‌లు విచారణ జరిపారని మంత్రి చెప్పారు.

ప్రాథమిక విచారణ అనంతరం 8 గురు అధికారులను, 99 మంది ఉద్యోగులను సస్పెండ్ చేయడం జరిగింది.

సక్రమ విచారణకు మంత్రి నిరాకరణ

సి.బి.ఐ చేత విచారణ జరిపించవలసిన అవసరం లేదని మంత్రి, సక్రమవిచారణకు మొండిగా నిరాకరించారు.

శాసనసభా కమిటీని వేయవలసిన అవసరం వైరం లేదని మంత్రి వాదించారు.

ప్రభుత్వం వ్యవసాయశాఖ డైరెక్టర్‌ను సంజాయిషీ ఇవ్వవలసిందిగా తిరిగి కోరడం జరుగుతుందని మంత్రి అన్నారు. ఆయన సంజాయిషీ ఇవ్వని పక్షంలో చర్య తీసుకొంటామన్నారు. కానీ సస్పెండ్ చేస్తామన లేదు.

కృష్ణాడివిజన్

పి. పి. యస్. ఆర్. టి. సి.

మినిస్టీరియల్ సిబ్బంది మాతృసంస్థలో చేరిక

విజయవాడ, ఆగస్టు 17

దీర్ఘకాలంగా మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్‌లో వుండి, దాని కార్మిక వ్యతిరేక ధోరణులను నిరసిస్తూ కృష్ణా డివిజన్‌లోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులోని మినిస్టీరియల్ సిబ్బంది తిరిగి ఎ. పి. యస్. ఆర్. టి. సి ఎంప్లాయీస్ యూనియన్‌లో సభ్యులుగా చేరారు.

ఈ రోజు ప్రాంతి సహాయ కార్యదర్శి శ్రీ వి. వెంకయ్య ఆధ్వర్యంలో సమావేశమై నూతన యూనిట్ కమిటీని ఎన్నుకొన్నారు.

ఈ సందర్భంగా వారు కమిటీకి ఎన్నికయ్యారు. శ్రీ కె. కృష్ణారావు (యూనిట్ సెక్రటరీ) శ్రీ యస్. రామమోహనరావు డిప్యూటీ సెక్రటరీ) శ్రీ యం. వెంకటేశ్వర్లు (కోశాధికారి) శ్రీ బి. సూర్యనారాయణ (మెంబరు) శ్రీ టి. జి. కుటుంబరావు (మెంబరు).

నూతన కమిటీని అభినందిస్తూ ప్రాంతి ఉపాధ్యక్షులు శ్రీకృష్ణమోహన్, యూనియన్ గత 30 సంవత్సరాలుగా కార్మిక ప్రయోజనాలకై ఏ విధంగా పోరాడుతూ వచ్చిందో వివరిస్తూ భవిష్యత్ పోరాటాలకై ఆర్. టి. సి ఉద్యోగులందరూ తన తమ భేదాలు లేకుండా సమిష్కృతం కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా సాయుధ పోరాట రజతోత్సవాలు

పోరాటాన్ని గురించిన ఫొటోలు, పుస్తకాలు పంపండి

రాజబహదూర్ గౌడ్ విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 17

తెలంగాణా సాయుధ పోరాట రజతోత్సవ కమిటీ కార్యదర్శి డాక్టర్ రాజ బహదూర్‌గౌడ్ నేడొక ప్రకటనలో ఈ క్రింది విధంగా తెలిపారు :

"నిజాం నిరంకుశ పాలనను సాయుధ పోరాటం ద్వారా కూలద్రోయాలిందని 1947 సెప్టెంబరు 11 న శ్రీయుతులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మక్దూం మొహియుద్దీన్‌ల సంయుక్త ప్రకటన ద్వారా కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది.

ఆ సమయానికి ఉద్యమం గుణాత్మకంగా ఒక నూతన దశకు చేరుకోవడంతో అప్పుడు ఆ నిర్ణయం తప్పని సరైంది.

భారత విముక్తి పోరాటంలో భాగమైన ఈ మహత్తర సాయుధ పోరాటం 25 వ వార్షికోత్సవాన్ని జరపాలని ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నిశ్చయించింది. ఈ ఉత్సవాలు సెప్టెంబరు 11 న హైదరాబాద్‌లోని సారస్వత పరిషత్ హాల్‌లో ఒక ప్రత్యేక ఉత్సవంతో ప్రారంభమై అక్టోబరు 11 వరకు నెల్లాళ్ళ పాటు కొనసాగుతాయి.

ఈఉత్సవాన్ని ప్రారంభించాల్సిందిగా కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ డాంగేను ఆహ్వానించాము.

ఆ సందర్భంగానే ఫోటోలు, పుస్తకాలు, కరపత్రాల ప్రదర్శన ఒకటి ఏర్పాటు చేస్తున్నాము. ఈ పోరాటానికి సంబంధించిన ఫొటోలు, పుస్తకాలు, కరపత్రాలు తదితరాలను తమ వద్దఉన్న వాటిని పంపాల్సిందిగా మన కామ్రేడ్స్‌కు మిత్రులకు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము. వాటిని మాకు పూర్తిగా ఇచ్చివేయడం కొంతమంది కామ్రేడ్స్‌కు అభ్యంతరముంటే ప్రదర్శన అనంతరం వాటిని మా కామ్రేడ్స్‌కు తిరిగి మేము అప్పగిందగలం".

షాపు ఎంప్లాయీస్‌కు కనీస వేతనాలు

నిర్ణయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

హైదరాబాద్, ఆగస్టు 17

రాష్ట్రంలో దుకాణాల్లో పనిజేసే సిబ్బందికి కనీస వేతనాలను నిర్ణయిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ కనీస వేతనాలు, ప్రభుత్వ ఉత్తర్వులు ఆంధ్ర ప్రదేశ్ గజెట్‌లో ప్రకటన జరిగిన తేదీనుండి అమలులోకివస్తాయి.

వేతనాలు నిర్ణయించడంలో రాష్ట్రాన్ని రెండు మండలాలుగా విభజించింది.

మొదటిమండలంలో హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం నిజామాబాద్లు, రాజమండ్రి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, నెల్లూరు, ఆదోని, శ్రీకాకుళం, అనంతపూర్, కడప, తిరుపతి, కాకినాడ, విజయనగరం, మచిలీపట్నం వున్నాయి.

మిగిలా ప్రాంతాలన్నీ రెండోమండలం క్రిందకు వస్తాయి.

ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

సిబ్బంది తరగతి	మొదటి మండలం	రెండో మండలం
మేనేజర్	రు 250	210
ఎక్కౌంటెంటు	150	131
గుమస్తా లేక క్యాషియర్	137	114
సైపిస్టు	125	109
సేల్స్‌మెన్	140	122
హార్డ్‌వేర్‌మెన్	185	162
అసిస్టెంట్ సేల్స్‌మేన్	120	105
షాప్‌అసిస్టెంట్ హెల్పర్	78	68
పేపెన్, కొలంగరి	100	88
వ్యూన్, వాచ్‌మెన్	78	68
రేడియోమెకానిక్	180	147
డైస్కిల్ పిక్టర్	120	105
హెల్పర్	100	88
స్టిచ్చర్ (పైలటింగ్ షాపు)	130	114
కట్టర్ (పైలటింగ్ షాపు)	180	147

దినవారి కూలీ చెల్లించేటప్పుడు వేతనాన్ని 30 తో భాగించి, చెల్లించాల్సి వుంది.

ఈ వేతనాలు స్త్రీ, పురుషులకు సమానంగా వర్తిస్తాయి. పిల్లలకు, యువకులకు నిర్ణయించిన వేతనంలో 75 శాతం చెల్లించాల్సి వుంది.

శాంతిఖనిలో లాకౌట్ కొనసాగింపు

జెల్లంపల్లి, ఆగస్టు 14

గత 11 రోజులు నుంచి శాంతిఖనిలో లాకౌట్ కొనసాగుతున్నది.

ప్రస్తుతం యాజమాన్యం పని పద్ధతులను మార్చింది. ఎలెక్ట్రిక్ బ్లాస్టింగ్ పద్ధతిని ప్రవేశ పెట్టారు. షాట్ ఫైరర్స్‌కు పని భారం పెంచారు.

కోల్ కట్టర్స్ మధ్య, షాట్ ఫైరర్స్ మధ్య రీలికలు సృష్టించేందుకు యాజమాన్యం ప్రయత్నిస్తున్నది.

అయితే కార్మికులు, యాజమాన్యం ఎత్తుగడలను గ్రహించి, అదనపు పనులను చేయడానికి హెల్పర్లను నియమించాలని ఐక్యంగా డిమాండ్ చేస్తున్నారు.

షాట్ ఫైరర్లకు హెల్పర్లను నియమించకుండా యాజమాన్యం షాట్ ఫైరర్ల పని భారాన్ని పెంచింది.

యాజమాన్యం అనుసరిస్తున్న ఎత్తుగడల కారణంగా పరిస్థితి తీవ్ర రూపం దాలుస్తున్నది.

రాజస్థాన్ వైద్య విద్యార్థుల నిరవధిక సమ్మె

జైపూర్, ఆగస్టు 18

రాజస్థాన్‌లోని 5 మెడికల్ కాలేజీలకు చెందిన 5000 మంది విద్యార్థులు నిన్న నిరవధిక సమ్మె ప్రారంభించారు.

స్టైపండ్ పెంచాలని, నిరుద్యోగ డాక్టర్లకు ఉపాధి సౌకర్యాలు కల్పించాలని, డాక్టర్ల ప్రైవేటుప్రాక్టీసు నిషేధించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె ప్రారంభించారు.

నిన్న ఉదయం రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శినీ, వైద్యశాఖ డైరెక్టరునూ విద్యార్థులు హౌస్ చేశారు.

బర్మా విమానానికి ప్రమాదం

రంగూన్ ఆగస్టు 17

27 మంది ప్రయాణీకులు గల బర్మా విమానం తీర ప్రాంతంలోని విమానాశ్రయం నుండి బయలుదేరిన కొద్ది సేపటికి బంగాళాఖాతంలో కూలిపోయింది.

ప్రమాదంనుండి తప్పించుకొన్న యిద్దరు మినహా విమానంలోని మిగతా ప్రయాణీకులు బహుశా సముద్రంలో మునిగిపోయివుండవచ్చు నని తెలిపారు. తీరానికి అతిసమీపంలోనే విమానం కూలిపోయిందని వారు తెలిపారు.

ప్రయాణీకుల డెడ్ బాడీలు తెలుసుకునేందుకు హెలికాప్టర్లు గాలింపు జరుపుతున్నాయి.

ఇనుప ఖనిజ అభివృద్ధి బోర్డు

న్యూఢిల్లీ, ఆగస్టు 17

ఇనుప ఖనిజం బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉక్కు శాఖ మంత్రి శ్రీ మోహనకుమార్ మంగళం నిన్న పార్లమెంటు సంప్రతింపుల కమిటీ సమావేశంలో తెలియచేశారు.

దేశంలో ఇనుప ఖనిజ అభివృద్ధికి బోర్డు ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు.

ప్రణాళికా సంఘం ఆదేశిక సూత్రాలు

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17

రాష్ట్రాలు 5 వ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలను రూపొందించుకునేందుకు గాను వచ్చే సంవత్సరం చూపాలంటానికి ఆదేశిక సూత్రాలను ప్రణాళికాసంఘం తయారు చేస్తుందని నేడు రాజ్యసభలో ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ మోహన్‌ధారియా తెలియచేశారు.

శ్రీ వి. బి. సింగ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి పై విషయం తెలియచేశారు.

అహోర కార్పొరేషన్ నిల్వలు

అహోర కార్పొరేషన్ వద్ద ఆహార ధాన్యాల నిల్వలు లేవన్న ఆరోపణలను నేడు రాజ్యసభలో వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ వక్కర్దీన్ అలీ అహ్మద్ ఖండించారు.

కార్పొరేషన్ వని తీరుపై దర్యాప్తు జరిపించాలి డిమాండ్ చేస్తూ ఉద్యోగులు జరుపుతున్న రిలే నిరాహారదీక్షకు సంఘీభావం ప్రకటించిన సందర్భాన త్రిమానంపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా మంత్రి పై ఆరోపణలు ఖండించారు.

ప్రభుత్వానికి, కార్పొరేషన్ ఉద్యోగులు సమర్పించిన మెమొరాండాలో ఆహార ధాన్యాల నిల్వలు లేవని పేర్కొనడం జరిగిందని కమ్యూనిస్టు నాయకులు శ్రీ జూపేక్ గుప్తా అన్నారు.

పాక్ గూఢచారి కార్యకలాపాలపై నిఘా

సరిహద్దు ప్రాంతాలలో పాక్ ఏజెంట్ల గూఢచారి కార్యకలాపాలను త్రిప్పి గొట్టేందుకు గానూ తీవ్రమైన నిఘాచేసి వుంచడం జరిగిందని నేడు రాజ్యసభలో హోంశాఖామంత్రి శ్రీ ఆర్ యన్. మిశ్రా తెలియచేశారు.

ఈ సంవత్సరం మొదటి 6 మాసాల్లో పంజాబ్ సరిహద్దులో 21 మంది పాక్ గూఢచారులను అరెస్టు చేయడం జరిగిందని మంత్రి చెప్పారు.

లంచం తీసుకుంటున్న ఇంజనీరు పట్టివేత

పేర్ల రాగి ప్యాక్టరీ చీఫ్ ఇంజనీరు, ఒక కాంట్రాక్టర్‌నుంచి న్యూఢిల్లీలోని ఒక హోటల్‌లో లంచం తీసుకుంటూ వుండగా గత జూన్ నెల 16 వ తేదీన పట్టివేయడం జరిగిందని నేడు లోక్‌సభలో లిఖిత పూర్వకంగా తెలియచేయబడింది.

రైల్వే లైన్ల విస్తరణ

రైల్వే మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17

వ్యావసాయకంగా ఇటీవల అభివృద్ధి చెందిన ప్రాంతాలకు రైల్వే మార్గాలను విస్తరించ చేయుటకు గల అవకాశాలను పరిశీలించగలమని, నేడిక్కడ రైల్వే మంత్రి శ్రీ టి. ఎ పాయ్ వెల్లడించారు.

పార్లమెంటు సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ రైల్వేలను విస్తరించే విషయంలో ఏ ప్రాంతాన్ని కూడా నిర్లక్ష్యం చేయడం జరగదని, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల విషయంలో శ్రద్ధవహించగలమని అన్నారు.

గుప్తధనం నిరోధానికి చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 17

దేశంలో గుప్తధనం చెలామణిని అరికట్టాలంటే, పెద్దనోట్లను రద్దుచేయాలని మార్క్సిస్టుపార్టీ పార్లమెంటు సభ్యులు శ్రీ జ్యోతిర్మయిబసు డిమాండు చేశారు.

డబ్బు, ఆభరణాల్లాంటి విలువైనవస్తువులపై పరిమితి విధించాలని ఆయనకోరారు.

పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ పొదుపు డిపాజిట్లు, లాటరీలు, ఫిక్సెడ్ డిపాజిట్లుపై ఆదుపు, ఆంక్షలు విధించాలని అన్నారు.

1970 జూన్ నెలవరకు చెలామణిలో వున్న నోట్లు మొత్తం రు 4247 19 కోట్లు కాగా అందులో సగం రు. 2114 77 కోట్లు వందరూపాయల నోట్లు అని, మూడవవంతు రు. 1480 78 కోట్లు పదిరూపాయల నోట్లు అని, వీటిని రద్దుచేయాలని కోరారు.

జాయింట్ కమిటీ తాత్కాలిక నివేదికలో సూచించినమేరకు నోట్ల రద్దును ప్రభుత్వం చేయాల్సివుందని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లో హెచ్. ఎమ్. టి. విస్తరణ పథకం

హైద్రాబాద్, ఆగస్టు 17

ఎలెక్ట్రిక్ బల్బులను, ట్యూబ్ లైట్లను తయారుచేసే యంత్రాలను ఉత్పత్తిచేసే విషయమై ప్రస్తుతం హైదరాబాదులోని హిందూస్తాన్ మెషీన్‌టూల్స్ (హెచ్. ఎం. టి) యూనిట్ పరిశీలిస్తున్నదని ఆ యూనిట్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పాటిల్ నేడిక్కడ పత్రికా సమావేశంలో తెలిపారు.

హెచ్. ఎమ్ టి. విస్తరణ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందనిచెప్పారు.

విస్తరణ పథకం అమలుకు విదేశీ సహకారం అవసరమని శ్రీ పాటిల్ తెలిపారు.

విద్యుదీకరణ పథకాలు త్వరిత గతిని అమలు పరుస్తున్న దృష్ట్యా భవిష్యత్తులో ఎలెక్ట్రిక్ బల్బులకు, ట్యూబ్ లైట్లకు గిరాకీ ఎక్కువ అవుతుందని ఆయన అన్నారు.

ముచ్చటైన అచ్చుపనులకు
స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్
ఫోన్ నెం. 75302
విజయవాడ-4

సినిమా ప్రకటనలు
తప్పక చూడండి!

కృష్ణ సమర్పించు
జయప్రద పిక్చర్స్ వారి
పండంటి కాపురం
కృష్ణ, రంగారావు, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, జమున, దేవిక, విజయనిర్మల, వి. పరోడాదేవి.

ఉషశ్రీవారి
మానవుడు-దానవుడు

నేటి నుండి
పటమట దుర్గామహాల్‌లో
రవిశంకర్ పిక్చర్స్‌వారి
మేనకోడలు



తెలుగులో సోవియట్ బుక్స్

			పేజీలు	రు.	పై.
1.	వేర్వేరు చక్రాలు	మతియేవ్	20	0	50
2.	వర్షంలో నక్షత్రాలు	నికోలాయ్ నొసోవ్	106	2	00
3.	చిన్నారి కోడిపుంజు బంగారు మేనిగౌను	టాల్‌స్టాయ్	24	0	60
4.	కొమ్ముల గొర్రెపిల్ల	సుకూర్‌బేక్ బెయ్‌షెనాలియేవ్	24	0	80
5.	అన్నిటికంటె బలమైన దెవరు?	పలేయ్‌సూస్లోవ్	24	0	80
6.	మొసలి కాజేసిన సూర్యుడు	కొర్నెయ్‌చుకోవస్కీ	24	0	50
7.	ఉన్నారు ఇలాంటి అబ్బాయిలు	అగ్నియాబర్టో	16	0	50
8.	కథలు	గోర్కీ	182	2	40
9.	జమీల్యా	ఐత్ మాతోవ్	100	0	40
10.	తొలి ఉపాధ్యాయుడు	"	104	0	70
11.	హానీకేక్స్ పెదతాతా-తాయం పెదతాతా	కాత్యానా మాత్రినా	24	1	00
12.	నిత్యజీవితంలో భౌతిక శాస్త్రం !!	యాకొవ్ పెరెల్మాన్	294	3	70
13.	ప్రాచ్య ప్రపంచంలో జాతీయ విమోచనోద్యమం	వి. ఐ. లెనిన్	365	1	40
14.	కార్మికవర్గం అంతర్జాతీయత	"	410	2	50
15.	నీలం నోట్‌బుక్	ఇ. కజకెవిచ్	185	2	50
16.	అతివాద బాల్యచాపల్యమూ - పెటీబూర్జువా మనస్తత్వమూ	వి. ఐ. లెనిన్	44	0	60
17.	మార్క్సిస్టు రాజకీయ ఆర్థిక శాస్త్ర మూలసూత్రాలు	లియోంటివ్	136	4	00
18.	సోవియట్ విద్యాలయాలు - బోధనా సమస్యలు	మకరెంకో	228	3	00
19.	మనం చూడని ప్రపంచం	లెపెషిన్స్కాయ్	208	4	40
20.	ప్రేమ జ్యోతి	చెకోవ్‌స్కి	393	4	00
21.	ఆధునిక చరిత్ర	ఎ. వి. ఎఫిమొవ్	603	9	00
22.	తత్వశాస్త్ర సంక్షిప్త చరిత్ర	క్లియుచిక్	100	1	70
23.	మార్క్సిస్టు తత్వశాస్త్రము	వి. అఫనాసియేవ్	515	5	00
24.	వచ్చాయి మంచి రోజులు	ఎమ్. సెల్‌మాక్	230	3	00

విశాలాంధ్రపబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్డు - విజయవాడ-2.
విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్ బజార్ - హైద్రాబాద్
ADMARK

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి లోక్‌సభలో డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 16

దేశంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రక్షణ కార్యక్రమం చేపట్టాలని లోక్‌సభలో అన్ని పక్షాల సభ్యులూ నేడు డిమాండ్ చేశారు.

శ్రీ నథూరామ్ అషిష్వార్(కాం) ప్రవేశపెట్టిన తీర్మానంపై ప్రసంగిస్తూ సభ్యులు అనేక సూచనలు చేశారు. పూ పరిమితి పట్టాల అమలు తర్వాత అదనపు భూముల పంపకం అత్యవసరమని అనేకమంది నొక్కిచెప్పారు. వెనుకబడ్డ ప్రాంతాల్లో పరిశ్రమలను నెలకొల్పాలన్నారు. వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి కేంద్రసంస్థ ఒకటి ఏర్పాటు చేయాలన్నారు.

"తనపాలనలోవ్యతిరేకంగానిలిచినప్రాంతాలను బ్రిటిష్ పాలకులు నిర్లక్ష్యం చేశారు. ఈ ప్రభుత్వం కూడా వాటిని పట్టించుకోలేదు" అని శ్రీ అర్జుండ్‌రాయ్ (కమ్యూనిస్టు) అన్నారు. ఉత్తర ప్రదేశ్ తూర్పు ప్రాంతంలోని తక్కెర మిల్లులను దారియం చేయాలనీ, అదనపు భూములను పంచాలనీ అన్నారు.

పారిశ్రామిక కాంగ్రెస్ నాయకుడు త్యాగి, ప్రపంచంలో అతి తక్కువ తలసరి ఆదాయం వచ్చే దేశాల్లో భారత్ ఒకటిగా ఉందని శ్రీ జ్యోతిర్మయి బాసు (మార్క్సిస్టు) అన్నారు.

జిల్లా స్థాయిల్లో ప్రణాళికలు ప్రారంభం కావాలని శ్రీ కె. డి. మాలవీయ (కాం) అన్నారు. భూములు పంచడం అవసరమన్నారు.

శాంతి అవకాశాలను కాలదన్నిన నిక్సన్ ప్రభుత్వం

పారిస్‌లో మేడమ్‌బిన్ విమర్శ

పారిస్, ఆగస్టు 18

"వియత్నాం సమస్య పరిష్కారానికి నిక్సన్ ప్రభుత్వం మొదటినుండీ తప్పు చేస్తూనేఉంది" అని దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ ప్రతినిధి మేడమ్ ఎన్ గుయెన్‌థీవిన్ పారిస్‌శాంతిచర్చలలో నిన్న అన్నారు.

1969 లో ఈ మహాసభ ప్రారంభమయింది. అదే సమయంలో అధ్యక్షుడు నిక్సన్ వైట్‌హౌస్‌లో అడుగు పెట్టారు. అధ్యక్షుడు నిక్సన్ కోరుకున్నట్లు ఇరవై యుద్ధాన్ని అంతం చేయటానికి అది చాలా అనుకూలమైన వాతావరణం" అని విన్ అన్నారు శాంతి చర్చల 155వ సమావేశంలో ఆమె ప్రసంగించారు. "వియత్నాం ప్రజల ప్రాతమిక హక్కులు, దక్షిణ వియత్నాం ప్రజల స్వయంనిర్ణయాధికారం ప్రాతిపదికగా శాంతియుతమైన పరిష్కారానికి అమెరికా ప్రభుత్వం ప్రయత్నించడం లేదన్నారు. "పైగా దానికి భిన్నంగా దక్షిణ వియత్నాంపై తన నయాదాలసవాద సర్దును మరింత బిగించడానికి అవకాశమిచ్చే పరిష్కారాన్నే అది కోరుకున్నది" అన్నారు.

శాంతికోసం తాము సన్నద్ధంగా ఉన్నామని 1969 జనవరిలో హనోయిమంత్రి "సప్తదైవసూచనలు" సమర్పించినప్పుడు నిక్సన్ దానిని కాలదన్నారని ఉపాధ్యక్ష పదవి అభ్యర్థి స్పిరో అగ్నీవల్ విమర్శించారు. గతంలో పారిస్ చర్చలలో అమెరికా ప్రతినిధిగా పాల్గొన్న అవెరిల్ హారిమన్ ఆయన సహాయకుడు సైరస్‌లు స్వీ విమర్శను బలపరచిన విషయం పాఠకులకు విదితమే.

నిన్న మేడమ్‌బిన్ చేసిన విమర్శకు అమెరికా ప్రతినిధి విలియం పోర్టర్ సమాధానమివ్వలేదు. ముందు కాల్పుల విరమణ జరిగితే తరువాత యుద్ధ సమయంలో "నిర్లక్ష్యంచేయబడిన అనకట్టలు" తదితర ఒనరులపట్ల శ్రద్ధవహించవచ్చునన్నారు.

"వియత్నాం స్వయం కృతాపరాధం"

ఉత్తర వియత్నాంపై దారుణమైన నేరాలు దాడులు తీవ్ర విరసనలు తెలిపినందుకు పోర్టర్ సమాధానమిస్తూ. "మీరు స్వయంగా సృష్టించుకున్న బాటి పర్యవసానాలనే మీరు తిరస్కరిస్తున్నారు. ఇక్కడ తగలబెట్టిన వాడి కారిన వేడి పొగ ఎవరూ సానుభూతి చూపరు" అని తలపిడుసులో అన్నారు.

గత మూడు సంవత్సరాలలోనూ శాంతి ఏర్పాటుకు వచ్చిన అవకాశాలను నిక్సన్ ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా కాలదన్నిందని ఉత్తరవియత్నాం ప్రతినిధి జువాన్‌థువే అన్నారు. కీలుబొమ్మ ప్రభుత్వానికి అమెరికా నడ్డాను శాంతి పరిష్కారానికి ప్రధాన అవరోధం ఉండన్నారు.

పైగాన్‌లో మిశ్రమ మంత్రివర్గం, జాతీయామోదయోగ్య ప్రభుత్వం అనే ప్రతిపాదనలను కీలుబొమ్మ ప్రతినిధి డాంగ్‌లాయ్ తిరస్కరించారు.

విశాలాంధ్ర నిర్వాహకులు [illegible] ఎడిటర్ టి. వెంకటేశ్వరరావు [illegible] R. No. 1179/57